# నేటినిజం

తెలుగు దినపత్రిక

E-mail : netinijam93@gmail.com

website:www.netinijam.com

హైదరాబాద్ మంగళవారం 31-1-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 132 పేజీలు:6 వెల: రూ.1/-


## నేపాల్ అధ్యక్ష ఎన్నికలకు మోగిన నగారా.. మార్చి 9న పోలింగ్

ఖాట్మండు, జనవరి 30:నేపాల్‌లో అధ్యక్ష ఎన్నికల నగారా మోగింది. ఈ నెల 9న అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించనున్నట్లు నేపాల్ ఎన్నికల సంఘం ప్రకటించింది. అదేవిధంగా మార్చి 17న ఉపాధ్యక్ష పదవికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నది. ఈ మేరకు నేపాల్ ఎన్నికల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది.

నేపాల్ అధ్యక్షురాలు విద్యాదేవి భండారి పదవీకాలం మార్చి 13న ముగియనుంది. దాంతో ఆ గడువుకు నాలుగు రోజుల ముందే అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇక నేపాల్ ఉపాధ్యక్షుడు నంద బహదూర్ పూన్ పదవీకాలం మార్చి 18న ముగియనుండగా.. అంతకు ఒక్కరోజు ముందు ఉపాధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి.నేపాల్ అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. నేపాల్ ఫెడరల్ పార్లమెంటులోని ఉభయ సభల సభ్యులు, ఏడు ప్రావిన్షియల్ అసెంబ్లీల సభ్యులు ఈ ఎలక్టోరల్ కాలేజీలో ఉంటారు. ఫెడరల్ పార్లమెంట్ సభ్యుల ఓటు విలు, ప్రావిన్షియల్ అసెంబ్లీ సభ్యుల ఓటు విలువలు వేర్వేరుగా ఉంటాయి.నేపాల్ గణతంత్ర దేశంగా అవతరించిన తర్వాత ఆ దేశానికి విద్యాదేవి భండారీ రెండో ప్రెసిడెంట్. మొదటి మహిళా అధ్యక్షురాలు. నేపాల్ తొలి అధ్యక్షుడిగా రామ్ బరన్ యాదవ్ బాధ్యతలు నిర్వహించారు. విద్యాదేవి భండారీ 2015 అక్టోబర్ 28న తొలిసారి నేపాల్ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. 2018 మార్చి 13న ఆమెను రెండోసారి అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు.

## నేను చెప్పింది తప్పయితే ఏ శిక్షకైనా సిద్ధం : మంత్రి కేటీఆర్



రాజన్న సిరిసిల్ల, జనవరి 30: (నేటినిజం ప్రతినిధి): : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మరోసారి బీజేపీ నేతలకు సవాల్ విసిరారు. ఏపీ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన ఒక్క అంశాన్ని కూడా కేంద్రం అమలు చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. నేను చెప్పింది తప్పని రుజువు చేస్తే నేను ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ సవాల్ విసిరారు.

2014 జూన్ 2 తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. కొత్తగా ఏర్పడ్డ ఈ రాష్ట్రానికి సంబంధించి ఏపీ పునర్విభజన చట్టంలో ఎన్నో రకాల హామీలు, వాగ్దానాలు కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఇచ్చింది. తెలంగాణకు సంబంధించినంత వరకు కచ్చితమైన, స్పష్టమైన వాగ్దానాలు చేసింది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కొత్త విద్యా సంస్థలు ఇస్తామని, పారిశ్రామిక కారిడార్‌లు, రాయితీలు ఇస్తామని, ఇలా ఎన్నో రకాల వాగ్దానాలు పార్లమెంట్ సాక్షిగా చట్టంలో పొందుపరిచారు. సీట్ల సంఖ్య కూడా పెంచుతామని చెప్పారు. కానీ ఒక్క హామీ కూడా నెరవేరలేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

మోదీకి ఇదే చిట్టచివరి బడ్జెట్..

ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతుంది. ఇది మోదీకి చివరి బడ్జెట్ అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎందుకంటే నేనేం శాపం పెట్టడం లేదు. ఈ ప్రభుత్వం మళ్లీ ఎన్నికలకు వెళ్లేలోపు 2024లో ప్రవేశపెట్టే బడ్జెట్ ఓటాన్ అకౌంట్ బడ్జెట్. దీనికి లెక్కాపత్రం ఉండదు. నిబద్ధత కూడా ఉండదు. వచ్చేవారు కొత్తగా పెట్టుకోవచ్చు. ఆ బడ్జెట్‌ను సవరించుకోవచ్చు. ఇప్పుడు పెట్టే బడ్జెట్‌కు మాత్రమే విలువ ఉంటుంది. కేంద్రానికి నిబద్ధత ఉంటే.. తెలంగాణ ప్రజలకు ఓఇచ్చిన మాట నిలుపుకునేందుకు ఇది చివరి అవకాశం అని పేర్కొన్నారు.

### తెలంగాణకు నయా పైసా పని చేయలేదు..

తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చండి అని కేంద్రాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు. 9 ఏండ్లలో తెలంగాణకు నయా పైసా పని చేయలేదు. తెలంగాణ సొమ్మును కేంద్రం వాడుకున్నది. 3 లక్షల 68 వేల కోట్ల రూపాయాలను కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ ప్రజలు కట్టారు. కేంద్రం తిరిగి రాజ్యాంగబద్ధంగా, ఫైనాన్స్ కమిషన్ సిఫారసు ఆధారంగా ఇవ్వాల్సిన 41 శాతం నిధులను, అంటే లక్షా 68 వేల కోట్లు మాత్రమే ఇచ్చారు. తెలంగాణ ప్రజల సొమ్ము, రక్తం, చెమటను ఇతర ప్రాంతాల్లో వాడుకున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వినియోగించారు. కానీ తెలంగాణకు వీసమెత్తు పని కూడా చేయలేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

### ఒక కొత్త రైల్వే ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు..

తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ఇప్పటి వరకు 8 ఏండ్లలో కొత్త రైల్వే లైన్, ప్రాజెక్టు మోదీ ప్రభుత్వం ఇవ్వలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఉన్న ప్రాజెక్టులను కూడా పూర్తి చేయలేదు. హైదరాబాద్ నుంచి సిద్దిపేట, సిరిసిల్ల మీదుగా మనోహరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే రైల్వే లైనును పూర్తి చేయలేదు. ఇంకా దారుణం ఏంటంటే.. 8 ఏండ్లలో తెలంగాణ రాష్ట్రంలో వేసిన రైల్వే లైన్ల పొడవు కేవలం 100 కి.మీ. కంటే తక్కువ. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ పెట్టలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు.

### ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చండి..

ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకోని, మేలుకొని తెలంగాణకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సికింద్రాబాద, కాజీపేట జంక్షన్లను నిర్వీర్యం చేస్తూ.. చాలా అన్యాయం చేశారు. ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణలోని రైల్వే ప్రాజెక్టులకు కేటాయింపులు చేయాలి. తెలంగాణ బీజేపీ ఎంపీలు ఇప్పటికైనా మేల్కొని కేంద్రాన్ని నిలదీయాలి. బడ్జెట్‌లో నిర్దిష్టమైన కేటాయింపులు వచ్చేలా చూడాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

### – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డిమాండ్

హైదరాబాద్ జనవరి 30 (ఎక్స్ ప్రెస్ స్నెవ్ స్);తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ,రాష్ట్ర కార్యవర్గ సమావేశం,నేడు రెడ్డి హాస్టల్ హైద్రాబాద్ లో జరిగింది. ఈ సమావేశంలో 33 జిల్లాల నుండి కార్యవర్గ సభ్యులు అందరూ హాజరైనారు. ఈ సమావేశంలో పెండింగ్ లో ఉన్న సమస్యలపై చర్చించారు.సమావేశాన్ని ఉద్దేశించి, సంఘ సెక్రెటరీ జనరల్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం [illegible] ఆలోచించి,పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఫిబ్రవరి 21,22 తేదీల్లో ,హైదరాబాద్ లో లో జరుగుతాయని, నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నికలు కూడా నిర్వహిం చబడతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా సమావేశం ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. 1)ప్రభుత్వం పెన్షనర్లకు ఇహెచ్ఎస్ స్కీమ్ ను క్యాశ్లేస్ గా ట్రీట్మెంట్ జరిగే విధంగా అమలు చేయాలని,2) పెన్షనర్లకు ఇవ్వాల్సిన 2వ డిఆర్ లను వెంటనే మంజూరు చేయాలని 3) ప్రతీ నెలా 1వ తేదీన పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశం లో బిఆర్ మోహన్,శ్రీపాద సోమయ్య,గోపాల్ రెడ్డి,వి. సురేష్, నాగయ్య,మల్లారెడ్డి, తిరువరం గం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లిస్తే అద్భుతాలు చేస్తామని మన రైతులు నిరూపించారు: మంత్రి కేటీఆర్

మెదక్,జనవరి 30:(నేటినిజం ప్రతినిధి): నీళ్లిస్తే అద్భుతాలు చేస్తామని మన రైతులు నిరూపించారని మంత్రి కేటీఆర్ అన్నారు. స్వల్ప సమయంలో తెలంగాణ ప్రగతి సాధించిందని వెల్లడించారు. నీటి వనరుల్లో విప్లవం సాధించామని చెప్పారు. అనతి కాలంలోనే మిగులు విద్యుత్ సాధించామన్నారు. రైతులకు 24 గంటల కరెంటు అందిస్తున్నామని చెప్పారు. మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో రూ.450 కోట్ల పెట్టుబడితో ఏర్పాటుచేసిన ఐటీసీ ఉత్పత్తుల తయారీ పరిశ్రమను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఐటీసీ అతిపెద్ద పేపర్ మిల్లు తెలంగాణలోనే ఉందన్నారు. తెలంగాణపై ఐటీసీ ఛైర్మన్ సంజీవ్‌పురి ప్రశంసలు సంతోషం కలిగించాయని చెప్పారు. ఈ ప్లాంటులో గోధుమ పిండి, చిప్స్, బిస్కెట్లు, నూడుల్స్ తయారు చేస్తున్నారని వెల్లడించారు.



నీటి వనరుల్లో విప్లవం సాధించామని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరాన్ని నాలుగేండ్లలోనే పూర్తి చేశామన్నారు. 10 టీఎంసీల కాళేశ్వరం నీటిని పరిశ్రమలకు అందిస్తున్నామని చెప్పారు. దేశంలో ఇంటింటికీ మంచినీళ్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వెల్లడించారు. మిషన్ కాకతీయతో 46 వేల చెరువులను బాగుచేశామని, దీంతో వ్యవసాయ స్థిరీకరణ, సాగుపెంపు సాధ్యమైందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులతో సాగువిస్తీర్ణం రెట్టింపయిందని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గొర్రెలు, మేకల సంఖ్య రెట్టింపయిందన్నారు.

వచ్చే ఐదేండ్లలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. విదేశాల నుంచి నూనెల దిగుమతిని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఐటీసీకి ఆసక్తి ఉంటే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పెట్టాలని సూచించారు. ములుగు జిల్లా కమలాపురంలో రేయాన్స్ ఫాక్టరీని టేకప్ చేయాలని కోరారు. పరిశ్రమల వల్ల స్థానికులు పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహకారం అందిస్తామన్నారు.

ప్రైవేటు రంగంలో వచ్చే పెట్టుబడులకు ప్రజలు సహకారం అందించాలన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఐటీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానికంగా వైద్యారోగ్య, విద్యా రంగంలో ఐటీసీ సహకారం అందించాలని, స్థానిక రైతుల నుంచి ముడి పదార్థాలు కొనాలని కోరారు. భూమి కోల్పోయినవారిని ఆదుకునే బాధ్యతపై అందరిపై ఉందన్నారు.

## మసీదులో ఆత్మాహుతి దాడి.. 28 మంది మృతి..150 మందికి పైగా గాయాలు

ఇస్లామాబాద్. జనవరి 30: పాకిస్థాన్‌లోని పెషావర్‌లో ఆత్మాహుతి దాడి జరిగింది. పోలీస్ లైన్స్ ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం మసీదులో ప్రార్థనల సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ దాడిలో 28 మందికిపైగా మృతి చెందగా.. సుమారు 150 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం ప్రార్థనల సమయంలో పేలుడు జరిగినట్లు పోలీసులు, స్థానికులు చెబుతున్నారు. మసీదులో ఓ వ్యక్తి తనతంట తాను పేల్చుకున్నట్లు భావిస్తున్నారు. తొలి వరుసలో ఉన్న వ్యక్తి ఆత్మాహుతికి పాల్పడినట్లు అంచనా వేస్తున్నారు. జోర్ ప్రార్థనలు జరుగుతున్న సమయంలో దాడి జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు.



మరోవైపు పేలుడు జరిగిన ప్రదేశాన్ని పోలీసులు సీజ్ చేశారు. కేవలం అంబులెన్స్‌లను మాత్రమే అనుమతిస్తున్నారు. పేలుడు ధాటికి భవనం పూర్తిగా దెబ్బతిందని.. భవనం కొంత భాగం కుప్పకూలిపోగా ఆ శిథిలాల కింద కొందరు చిక్కుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

## వక్రబుద్ధితో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు: మండలి చైర్మన్ గుత్తా

హైదరాబాద్, జనవరి 30:శాంతి, సామరస్యంతోనే గాంధీజీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గాంధీ చెప్పిన పద్ధతులను ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. మానవ వనరులు వినియోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని చెప్పారు. గాంధీ వర్ధంతి సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనసభ ఆవరణలో మహాత్మునికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదలకు మాటలతోనే కాకుండా చేతలతో సాయం చేయాలన్నారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం కేసీఆర్ మాత్రమే అమలు చేస్తున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణను అనుసరిస్తున్నాయని చెప్పారు. కేంద్రం కొన్ని విషయాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ వాస్తవాలను దాచలేకపోతున్నదని తెలిపారు.

దేశంలోని సమాఖ్య వ్యవస్థ, లౌకిక విధానాన్ని కాపాడుకోవాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులు రాజ్యాంగానికి ఆటంకం కలిగిస్తున్నాయని చెప్పారు. వక్రబుద్ధితో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ పదవిలో ఉన్నవారు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. శాసన మండలి, శాసన సభ, గవర్నర్ ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా అన్నీ సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బడ్జెట్ లో బీసీల సంక్షేమం కొరకు అధిక బడ్జెట్: మంత్రి తలసాని

హైదరాబాద్ జనవరి 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఈరోజు తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మరియు సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ మాటాడుతూ బీసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అదేవిధంగా త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో బీసీల సంక్షేమం కొరకు అధిక బడ్జెట్ కేటాయించే విధంగా ముఖ్యమంత్రిని ఒప్పిస్తానన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలసంక్షేమం కొరకు, బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం క్యాలెండర్ ను రూపొందించినందుకు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవును మంత్రిగారు అభినందించారు. అదేవిధంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ 2018 సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్నటువంటి బీసీ కార్పొరేషన్ రుణాలను తక్షణమే విడుదల చేయించాలని మంత్రి గారిని కోరినట్లు తెలిపారు.

## ప్రభుత్వ చర్యలతో తెలంగాణకు ఆధ్యాత్మిక శోభ : ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

ఆర్మూర్, జనవరి 30: తెలంగా ణ రాష్ట్రంలో ధర్మపరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. నందిపేట్ మండలం పలుగుట్ట కేదారేశ్వ రాశ్రమంలో వైభవోపేతంగా నిర్వహిస్తున్న సాధూ పరిషత్ 57వ మహాసభల్లో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

ప్రభుత్వ చర్యలతో తెలంగాణ రాష్ట్రం ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకుంటుందని తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేసే కార్యాక్రమాలు చేపట్టా రన్నారు. ఆధ్యాత్మిక రాజధానిగా రూ. 2వేల కోట్లతో యాదాద్రి శ్రీ లక్ష్మి నరసి ంహస్వామి ఆలయాన్ని పునర్నిర్మించి కేసీఆర్ చరిత్ర సృష్టించారని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. యాదాద్రి ఆలయం ప్రపంచ స్థాయి టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చెందుతోందన్నారు. దేవాలయాల అభివృద్ధికి బడ్జెట్‌లో రూ. 500 కోట్లు కేటాయింపులు చేయడమే కాక ధూపదీప నైవేద్యాలు, దేవాలయాల నిర్వహణకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న దమ్మున్న సీఎం కేసీఆర్ అని ఆయన తేల్చిచెప్పారు.

ఆర్మూర్ గొప్ప దైవచింతన కలిగిన నేల

ఆర్మూర్ గొప్ప దైవచింతన కలిగిన నేల అని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఇక్కడ ఎన్నో ప్రముఖ ఆలయాలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా పరమశివుడి దివ్యక్షేత్రంగా సిద్ధులగుట్ట భక్తకోటిని పరవశింప జేస్తోంది. పురాతన కాలంలో 9 మంది సిద్ధులు తపస్సు చేసిన ఫలితంగా ఈ పుణ్యక్షేత్రం నవనాథ సిద్ధులగుట్టగా ప్రసిద్ధి చెందింది. పరమశివుడి దివ్యఆలయంతో పాటు శివలింగం కలిగిన గుహ ఉండడం సిద్ధులగుట్ట ప్రత్యేకత. సిద్ధులగుట్టను గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని సంకల్పించి ఇప్పటికే రూ. 20 కోట్లతో ఘాట్ రోడ్డు వేయించాం. సిద్ధులగుట్టపై మరెన్నో నిర్మాణాలు చేపట్టాం అని ఎమ్మెల్యే తెలిపారు. మహాపీఠాధిపతులు, సాధువులు ఈ మహాసభలు ముగిసిన తరువాత సిద్ధులగుట్ట శివయ్యను తప్పకుండా దర్శించుకోవాలని అభ్యర్థిస్తున్నానని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కోరారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన మంత్రి కేటీఆర్



రాజన్న సిరిసిల్ల, జనవరి 30: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్.. వీర్నపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమం ఎలా ఉందని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు కేటీఆర్‌కు వివరించారు. కంటి వెలుగు శిబిరం వివరాలు, ఇప్పటి వరకు ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు, కండ్లద్దాలు పంపిణీ చేశారనే విషయాలను సిబ్బందిని అడిగి కేటీఆర్ తెలుసుకున్నారు.

కేటీఆర్ వెంట జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, కలెక్టర్ అనురాగ్ జయంతి, రాష్ట్ర పవర్‌లూం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ఉన్నారు.

## చరిత్రలో నేటినిజం



కం॥ ఆటపటముగ కృషియుంటెను
జోడలు, ప్రస్తుతులు గానెను సుగుణచరితగా
స్వాతిశయ మునకు రూపై
శోభి రివాజుల వెలిగిన "ప్రీతీజింటా" ॥

( జనవరి 31 ప్రీతీజింటా జననం..)

–రాధశ్రీ

సెల్:9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## ఎట్టకేలకూ దిగొచ్చిన కేసీఆర్ సర్కారు

### –గవర్నర్ ప్రసంగంతోటే మొదలు కానున్న బడ్జెట్ సమావేశాలు

హైదరాబాద్ జనవరి 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతోటే మొదలౌతాయని తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో తెలిపింది. దీనికి సంబంధించి హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను ఉపసంహరించుకుంది. గవర్నర్‌ను విమర్శించవద్దన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ప్రభుత్వం తరపు న్యాయవాది దుష్యంత్ దవే తెలిపారు. హైకోర్టు సూచనతో ప్రభుత్వ న్యాయవాది, గవర్నర్ న్యాయవాది చర్చించుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.

కొంత కాలంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు, ప్రభుత్వానికి మధ్య దూరం పెరగడంతో గవర్నర్ చర్యలపై ప్రభుత్వం ఏకంగా హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గవర్నర్ నుంచి అనుమతి రాకపోవడమే సర్కారు నిర్ణయానికి కారణమైంది. రాష్ట్ర శాసనసభ సమావేశాలు మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుండగా.. ఫిబ్రవరి 3న బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలపాల్సి ఉన్నందున.. అనుమతి కోరుతూ ఈ నెల 21నే గవర్నర్‌కు లేఖ పంపింది. అయితే గవర్నర్ తమిళిసై మాత్రం ఇప్పటికీ అనుమతి తెలపలేదు. పైగా గవర్నర్ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ఒక రిటర్న్ కమ్యూనికేషన్ వెళ్లింది. బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టేముందు గవర్నర్ ప్రసంగం ఉంటుందని, అందుకు సంబంధించిన కాపీ తమకు పంపారా? లేదా? అని గవర్నర్ కార్యాలయం సర్కారును కోరింది.

దీనిపై ప్రభుత్వం స్పందించలేదు. దాంతో గవర్నర్ కూడా అనుమతి విషయంలో నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు ఫిబ్రవరి 3 సమీపిస్తుండటంతో సర్కారు ఉక్కిరిబిక్కిరి అవుతోంది. చివరికి న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయనుంది. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవేను అందుకోసం రంగంలోకి దించింది. ప్రజాపద్దును శాసనసభలో ప్రవేశ పెట్టేందుకు తక్షణమే అనుమతించేలా గవర్నర్‌కు ఆదేశాలివ్వాలని హైకోర్టును కోరనుంది. ఈ పిటిషన్ చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ తుకారాంజీ నేతృత్వంలోని మొదటి కోర్టుకు వచ్చే అవకాశం ఉంది. కాగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 202 ప్రకారం బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టేందుకు గవర్నర్ ఆమోదం తెలపాల్సివుంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

ఈ నెల 21నే ప్రభుత్వం రాజ్‌భవన్‌కు లేఖ పంపినా గవర్నర్ ఆమోదం తెలకపోవడంపై ప్రభుత్వ వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ఇది రాజ్యాంగపరమైన విధి అని, గవర్నర్ ప్రసంగం ఉంటుందా? ఉండదా? అనేది అత్యవసరం కాదని అంటున్నాయి. ఈ రెండూ పరస్పరం విరుద్ధమైన అంశాలని, ఒకదానితో మరొకటి పోల్చడం సరికాదని వాదిస్తున్నాయి. రాజ్యాంగంలో ఎక్కడా గవర్నర్ ప్రసంగించాలన్న విషయం లేదని పేర్కొంటున్నాయి. ఆర్టికల్ 202 ప్రకారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు గవర్నర్ కచ్చితంగా ఆమోదం తెలపాల్సి ఉంటుందని గుర్తు చేస్తున్నాయి. ఆమోదం తెలపకపోవడమనేది రాజ్యాంగాన్ని కించపరచడం, రాజ్యాంగం నిర్దేశించిన ప్రక్రియకు ఆటంకం కలిగించడమే అవుతుందని ఆ వర్గాలు అంటున్నాయి. గవర్నర్ వ్యవహారశైలి వల్ల రాజ్యాంగపరమైన సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నాయి. ఇతరత్రా విషయాల్లో గవర్నర్ తన విచక్షణను ప్రదర్శించవచ్చుని, కానీ.. బడ్జెట్ ఆమోదం లాంటి విషయంలో మాత్రం గవర్నర్ విచక్షణ ప్రదర్శించే అవకాశం లేదని అంటున్నాయి. కాగా, ప్రభుత్వం గతేడాది బడ్జెట్ సందర్భంగా కూడా గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రవేశపెట్టింది.

అయినప్పటికీ ప్రజా సంక్షేమం దృష్ట్యా, ప్రజాపద్దును దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌కు ఆమోదం తెలిపానని గవర్నర్ తమిళిసై గతంలో వెల్లడించారు. కానీ, ఈసారి మాత్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకే ఇప్పటిదాకా ఆమోదం తెలపలేదు. దీంతో హైకోర్టుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే గవర్నర్ పదవి రాజ్యాంగబద్ధమైనది కావడంతోపాటు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో ప్రమాణ స్వీకారం చేయించేది కూడా గవర్నరే.గవర్నర్‌పై చర్యలకు రాష్ట్ర హైకోర్టు చర్యలు తీసుకుంటుందని ఊహించిన కేసీఆర్ సర్కారు చివరి క్షణంలో వెనకడుగు వేసింది. తద్వారా గవర్నర్‌కు, ప్రభుత్వానికి మధ్య సయోధ్య కుదిరింది.

## ఏపీ సీఎం జగన్ కు తప్పిన పెనుప్రమాదం

అమరావతి జనవరి 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):ఏపీ సీఎం జగన్ పెనుప్రమాదం తప్పింది. ఆయన విమానాన్ని అత్యవసరంగా గన్నవరం విమానాశ్రయంలో దించేశారు. ఢిల్లీ వెళ్లే సీఎం జగన్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. విమానం బయలు దేరిన కాసేపటికే సాంకేతిక లోపాన్ని గుర్తించిన పైలెట్.. అత్యవసరంగా గన్నవరం ఎయిర్ పోర్టులోనే ల్యాండింగ్ చేశారు.ప్రస్తుతం నిపుణులు విమాన లోపాన్ని గుర్తించి సరిచేసే పనిలో ఉన్నారు. విమాన ఇంజిన్ లో లోపమా? లేక మారేదైనా కారణమా? అన్నది తెలియాల్సి ఉంది.జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హెలిక్యాప్టర్ ప్రమాదంలో మరణించాక జగన్ విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అధికారులు అత్యంత భద్రంగా తీసుకుంటున్నారు. జగన్ ఎక్కువగా విమానాల్లోనే ప్రయాణిస్తున్నారు. రాష్ట్రంలో వాహనాల్లోనే ప్రయాణిస్తున్నారు.ప్రస్తుతం జగన్ విమానానికి అత్యవసర ల్యాండింగ్ అనగానే వైసీపీ శ్రేణులు ఉలిక్కిపడ్డారు. క్షేమంగా కిందకు చేరడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# చింతలతో ఆనందానికి దూరం కావద్దు

**(31 జనవరి 'మెహర్ బాబా వర్ధంతి' సందర్భంగా)**

20వ శతాబ్దపు మెహర్ బాబా 'కారుణ్య పిత'గా పిలువబడుతూ, ఉద్యమ కేంద్ర బిందువుగా నిలిచి, ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన మిలియన్ల శిష్యగణంచే 'అవతార్ (మానవుడి రూపంలో మాధవుడు)'గా కొలువబడ్డాడు. భారతీయ ఆధ్యాత్మిక గురువైన మెహర్ బాబా మహారాష్ట్ర పూనెలోని ఇరానీ జొరాస్ట్రియన్ కుటుంబంలో 25 ఫిబ్రవరి 1894న శేరియార్ ఇరానీ – షిరీన్ ఇరానీలకు 2వ కుమారుడిగా జన్మించారు. బాలుడికి తల్లితండ్రులు పెట్టిన పేరు మెర్వన్ షెరియర్ ఇరానీ. తన చిన్నతనం నుంచే మంచి కవి, సంగీత వాయిద్యకారుడిగా ఎదుగుతూనే బహుభాషావేత్తగా కాస్మోపాలిటన్ క్లబ్‌ను స్థాపించారు. మెహర్ బాబా 19వ ఏట నుంచి 7 సంవత్సరాలు ప్రముఖ ఆధ్యాత్మిక గురువులైన హజ్రత్ బాబాజన్, ఉపస్నీ మహారాజ్, షిరిడీ సాయి, తాజుద్దీన్ బాబా, నారాయణ్ మహారాజ్‌లను 'ఫర్‌ఫెక్ట్ మాస్టర్స్'గా భావించి, ఆ ఆధ్యాత్మిక గురువులతో సన్నిహితంగా మెదిలి పరివర్తనం చెందారు.

విచారం వద్ద సంతోషమే ముద్దు (డోన్ట్ వర్రీ బీ హాపీ):

10 జూలై 1925 నుండి మౌనవ్రతం ప్రారంభించి 44 ఏండ్ల పాటు వ్రాత, సైగలతోనే బోధనలు చేశారు. సూఫీ, వేదిక్, యోగ శాస్త్రాలను మేళవించి మానవ జీవనసారాన్ని, జీవన లక్ష్యాలను ప్రభావవంతంగా బోధించారు నాటి అవతార్ మెహర్ బాబా. ప్రతి ఆత్మ పరమాత్మ స్వరూపమని, అందరిలో దేవుడు ఉన్నాడని తన ఉపన్యాసాలను అందించారు. 'గాడ్ స్పీక్స్' అనే పుస్తకాల ద్వారా తన సందేశాలను భక్తకోటికి అందించారు. తన బోధనల్లో మాదకద్రవ్యాల దుర్వినియోగం, పునరావాసం, మానస్తత్వశాస్త్రం, మెటాఫిజిక్స్ లాంటి మేధో అంశాలు ఉండేవి. తన శిష్యులు ఏర్పాటు చేసిన 'అవతార్ మెహర్ బాబా చారిటబుల్ ట్రస్ట్' ద్వారా బాబా బోధనలను నేటితరాలకు అందుబాటులో ఉంచారు. 'డోన్ట్ వర్రీ, బీ హాపీ' అనే నినాదంతో తన బోధనలను విశ్వవ్యాప్తం చేశారు. 1920ల్లో అహ్మద్‌నగర్ సమీపంలో మెహరాబాద్ (దీవెనల వనం) ఆశ్రమాన్ని స్థాపించి పాఠశాలలు, ఆసుపత్రులు ఉచితంగా నిర్వహించారు. కుష్టురోగులు, వికలాంగులు, దళితులు, పేదలకు ఉచిత సేవలు చేశారు. 1931 నుండి యూరప్, అమెరికా, ఇంగ్లాండ్‌లలో పర్యటించి శిష్యమండలికి ఉపన్యాసాలు అందిస్తూనే పలు ప్రముఖులను కలిసే వారు బాబా. గాంధీతో మూడుసార్లు కలిసి తన అభిప్రాయాలను పంచుకున్నారు.

మౌనంతో మానవత్వ పరిమళాల పంపకం:

1949 – 1952 మధ్య కొద్ది మంది శిష్యులతో కలిసి 'న్యూ లైఫ్' సిద్ధాంతంతో తన అదీనంలో ఉన్న ఆస్తులను విడిచి బాబా బోధనలను భారతమంతా వినిపించారు. 31 జనవరి 1969న మెహరాబాద్ ఆశ్రమంలో 'నేను దేవుడి అవతారమని మరువకండి' అని సూచిస్తూ తుది శ్వాస విడిచారు. బాబా శిష్యులు తన వర్ధంతిని 'అమరతిథి (మరణంలేని దినం)'గా పాటిస్తారు. బాబా పార్థివదేహాన్ని గులాబీలు, మంచు గడ్డలతో కప్పి వారం రోజులు శిష్యుల అంతిమ దర్శనానికి అందుబాటులో ఉంచారు. మెహరాబాద్‌లోని బాబా సమాధి నేటికీ దర్శనీయ స్థలంగా ప్రసిద్ధి పొందింది. 'ది అవేకనర్ (మేలుకొలిపే వాడు)'గా పిలువబడిన మెహర్ బాబా రాముడు, కృష్ణుడు, బుద్ధుడు, క్రీస్తు, మహ్మద్ ప్రవక్తలు ఒక్కరే అని ప్రభోదించారు. 'అవసరార్థులకు సేవ చేయడం అన్ని ప్రార్థనల కన్న మిన్న' అని బోధించిన బాబా 'చింతించకండి, సంతోషంగా ఉండడని' మానవాళికి పిలుపునిచ్చారు.



మౌనంతోనే మానవత్వాన్ని, జీవనతత్వాన్ని, జీవిత పరమార్థన్ని బోధించిన మెహర్ బాబా జీవితం నేటి యువతకు దీప స్తంభం కావాలని ఆశిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ఒఎన్‌జిసి సరూపమైన ఐకానిక్ సాగర్ సామ్రాట్‌ను దేశానికి పునరంకితం చేసిన పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హార్దీప్ సింగ్ పూరి



న్యూఢిల్లీ, జనవరి 30:' ఒఎన్‌జిసి జీతేగా తో ఇండియా జితేగా ( ఒఎన్‌జిసి విజయం భారతదేశం విజయం)" అని పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హార్దీప్ సింగ్ పూరి అన్నారు. సాగర్ సామ్రాట్‌పై 2023 జనవరి 28 న జరిగిన ఒక కార్యక్రమంలో మొబైల్ ఆఫ్‌షోర్ ప్రొడక్షన్ యూనిట్ (మోపు) గా.ఐకానిక్ డ్రిల్లింగ్ రిగ్ ని మంత్రి పునరంకితం చేశారు. మంత్రి ఒఎన్‌జిసి, ఇంధన సైనికులను వారి కుటుంబాలను కలవడానికి ఒఎన్‌జిసి కేంద్రీయ విద్యా (గ్రౌండ్స్, పన్వెల్ ఫేజ్ 1 ను సందర్శించారు.

సాగర్ సామ్రాట్ వద్ద కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు, గృహ, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ హార్దీప్ ఎస్. పూరి ఒఎన్‌జిసి చైర్మన్ అరుణ్ కుమార్ సింగ్, డైరెక్టర్ (టెక్నికల్ అండ్ ఫీల్డ్ సర్వీసెస్) ఓం ప్రకాష్ సింగ్

సాగర్ సామ్రాట్‌ను డ్రిల్లింగ్ రిగ్‌గా నడుపుతున్న ఒఎన్‌జిసి ఉద్యోగులను మంత్రి కలుసుకున్నారు. దానిని మోపుగా మార్చడానికి పనిచేసిన బృందం కూడా. బొంబాయి హై డిస్కవరీ తరువాత డెబ్బైలలో పనిచేసిన సాగర్ సామ్రాట్ ప్రారంభ సిబ్బందిని మంత్రి సత్కరించారు. భారతదేశ ఇంధన భద్రత కోసం వారి ప్రయత్నాలను కొనసాగించాలని ఇంధన సైనికులకు సూచించారు. హైడ్రోకార్బన్ అన్వేషణ పరంగా ప్రపంచవ్యాప్తంగా "బంజరు" అని ముద్ర పడినపుడు సాగర్ సామ్రాట్ తన స్వంత నూనెనుఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనే భారతదేశం దార్శనికతకు సాక్ష్యం అని మంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. భారతదేశం ప్రముఖ ఫలవంతమైన ఆయిల్‌ఫీల్డ్‌ను ఉపయోగించడంలో, ఒఎన్‌జిసి పరిజ్ఞానం, నిరంతర నైపుణ్యం, సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి స్థిరంగా కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. సాగర్ సామ్రాట్ సిబ్బంది మంత్రి నుండి ప్రేరణ పొందారు, "మీరు ఇంధన సైనికులు, మీ ప్రయత్నాలు ఇప్పుడు భారతదేశంలో జరుగుతున్న శక్తి విప్లవానికి బలాన్ని పెంచుతాయి. మీరు భారతదేశ శక్తి పరివర్తనను నడిపించే సిబ్బంది. మీ ప్రయత్నాలు మా జాతీయ శక్తి లక్ష్యాలను గ్రహించే దిశగా మా ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాయి. " అని కేంద్ర మంత్రి తెలిపారు.

సాగర్ సామ్రాట్ వద్ద కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు, గృహ, పట్టణ అభివృద్ధి మంత్రి శ్రీ హార్దీప్ సింగ్ పూరి

ఈ సందర్భంగా ఓ ఎన్ జి సి రిగ్స్, ప్లాట్‌ఫారమ్‌ల నమూనాలను కలిగి ఉన్న విద్యా ప్రదర్శన నిర్వహించారు. 'కలర్స్ ఆఫ్ ఇండియా' ను జరుపుకునే నృత్య ప్రదర్శన కూడా అనేక పోటీలతో పాటు జరిగింది. మంత్రి ఒఎన్‌జిసి ఉద్యోగులు మరియు కుటుంబాలతో సంభాషించారు మరియు పెరుగుతున్న భారతదేశం యొక్క భవిష్యత్తు వారి సహకారం మీద ఆధారపడి ఉంటుందని వారికి ప్రేరణనిచ్చారు. ప్రపంచంలో భారతదేశం వేగంగా పెరుగుతోంది అని అన్నారు.

1973 లో ప్రారంభమైన సాగర్ సామ్రాట్ జపాన్లోని మిత్సుబిషి యార్డ్‌లో నిర్మించారు. 3 ఏప్రిల్ 1973 న హిరోషిమా నుండి ప్రయాణించారు. ఇది ఒఎన్‌జిసి మొట్టమొదటి ఆఫ్‌షోర్ బావిని 1974 లో అరేబియా సముద్రంలోని ముంబై ఆఫ్‌షోర్ ప్రాంతంలో బొంబాయి హై అని పిలిచేవారు. సాగర్ సామ్రాట్ గ్లోబల్ ఆయిల్ మ్యాప్‌లో ఉంచడం ద్వారా భారతదేశ చమురు సంపద ప్రధానమైంది.

కేంద్ర పెట్రోలియం సహజ వాయువు ,గృహ మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ హార్దీప్ సింగ్ పూరి ఓంజిసి ఇంధన సైనికులతో కలుసుకున్నారు . వారితో సంభాషించారు

మోపు సాగర్ సామ్రాట్ 23 డిసెంబర్ 2022 న ఉత్పత్తిని ప్రారంభించింది. ముంబైకి పశ్చిమాన 140-145 కిలోమీటర్ల దూరంలో ఉన్న వెస్ట్రన్ ఆఫ్‌షోర్ (డబ్ల్యూ.ఓ)-16 ఫీల్డ్‌లో ఈ నౌకను ఉంచారు. 76 మీటర్ల నీటి లోతులో ఓఎన్జీసీ ప్రస్తుత డబ్ల్యూ.ఓ-16 వెల్ ప్లాట్‌ఫాం ప్రక్కనే ఉన్న ఈ నౌక డబ్ల్యూ.ఓ క్లస్టర్‌లోని ఉపాంత క్షేత్రాల నుండి ఉత్పత్తి చేయడంలో కీలకమైనది, తద్వారా పశ్చిమ ఆఫ్‌షోర్ నుండి ఉత్పత్తిని పెంచుతుంది. ముడి చమురు రోజుకు 20,000 బారెల్స్ నిర్వహించడానికి మోపు రూపొందించారు. గరిష్టంగా ఎగుమతి గ్యాస్ సామర్థ్యం రోజుకు 2.36 మిలియన్ క్యూబిక్ మీటర్లు ఉంటుంది.

# మీ ఆశీస్సులు ఉన్నంతవరకు ఎవరూ ఏమీ చేయలేరు..

- అధికార మదంతో ఇబ్బందులకు గురిచేశారు..
- నన్ను నమ్ముకున్న వాళ్లకు కూడా అన్యాయం చేశారు
- మీ అభిమానం ఇలాగే ఉండాలి
- మధిర ఆత్మీయ సమావేశంలో పొంగులేటి

బోనకల్, జనవరి 30 (నేటినిజం ప్రతినిధి) :అధికారమదంతో కొందరు తనను ఎన్నో ఇబ్బందులకు గురిచేశారని.. మీ అభిమానం ఉన్నంత వరకు శీనన్నను ఎవరూ ఏమీ చేయలేరని ఖమ్మం మాజీ పార్లమెంటు



సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనం బోనకల్ లో నిర్వహించగా... పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅథితి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా మీరందరూ నేను ఒంటిరివాడిని కాదని అభిమానం చూపిస్తున్నారన్నారు. జిల్లాలోని కొందరు ముఖ్యులతో పాటు బీఆర్ఎస్ పెద్దలు సైతం తనపై కుట్రలు పన్నారని ఆరోపించారు. వైఎస్ఆర్ సీపీలో ఉన్న తాను బీఆర్ఎస్ పార్టీ పెద్దల మాట విని వందల మంది ముఖ్యనాయకులు, వేలమంది అనుచరులు, లక్షల మంది కార్యకర్తల తో బీఆర్ఎస్ పార్టీలో చేరితే నమ్మక ద్రోహం చేశారన్నారు. పార్టీలో చేరక ముందు ఇచ్చిన వాగ్దానాలను పార్టీలో చేరిన తర్వాత నెరవేర్చలేదని, తద్వారా నన్ను నమ్ముకున్న ఎంతో మంది నాయకులకు అన్యాయం జరిగింద న్నారు. చేతకాక ప్రజాభిమానం పొందలేని కొందరి ఓటమికి నేను కారణమనే నెపం నెట్టి టికెట్ ఇవ్వలేదన్నారు. అంతేకాదు..వేరేపార్టీకి చెందిన ఓ వ్యక్తిని గులాబీ పార్టీలో చేర్చుకుని టికెట్ ఇచ్చి మోసం చేయడమే కాకుండా.. పార్టీ తప్పకుండా చూసుకుంటుందని చెప్పి మాయమాటలు చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలిటిక్స్ లోకి వచ్చిన కొత్తలో శీనన్న ఎవరో పూర్తిగా తెలియకుండానే బ్రహ్మరథం పట్టారని.. ఇప్పుడు కూడా అదే అభిమానం చూపడం సంతోషంగా ఉందన్నారు. ఏది ఏమైనా మీ ఆశీర్వాదాలు తప్పక ఉండాలని కోరారు.

# స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు



ఖమ్మం, జనవరి 30: (నేటినిజం ప్రతినిధి): భారతదేశాన్ని స్వతంత్రంగా మార్చడంలో తమ ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరిస్తూ... పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయం, పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన"షహీద్ దివాస్" సందర్భంగా అడిషనల్ డిసీపీ లాఅండ్ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్, ఏఆర్ అడిషనల్ డిసీపీ కుమారస్వామి భారతీయ అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ ప్రాణాలను త్యాగం చేసిన భారత స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకార్థం పోలీసులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.కార్యక్రమంలో కార్యాలయ ఏవో అక్తరూనీసాబేగం, సిఐ సత్యనారాయణ రెడ్డి, ఆర్ఐలు రవి, శ్రీనివాస్, సాంబశివరావు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత

**–శివసేన్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధన కార్యదర్శి ఏ సుదర్శన్వినోద్**

న్యూఢిల్లీ, జనవరి 30:జాతిపిత మహాత్మా గాంధీ 75 వ వర్ధంతి సందర్భంగా శివసేన పార్టీ ఆద్వర్యం లో గాంధీ హాస్పిటల్ ముషీరాబాద్ మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర ఘనంగా నివాళులర్పించారు. ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో శివసేన్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధన కార్యదర్శి ఏ సుదర్శన్, వినోద్ కుమార్ శేఖర్ శ్రీనివాసులు మంచాల జ్యోతి మేడం మరియు కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ బాల బాలికలు పాల్గొన్నారు

# పత్తి లారీ బోల్తా.. డ్రైవర్‌కి గాయాలు

అమరావతి: జనవరి 30: మండలం పరిధిలోని జొన్నగిరి గ్రామ సమీపంలోనే చెరువు కట్ట వద్ద సోమవారం మధ్యాహ్నం పత్తి లారీ బోల్తా పడింది. ఆదోని నుండి చెన్నైకి వెళుతున్న పత్తి లారీ చెరువు కట్ట వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. అయితే ఈ ప్రమాదంలో డ్రైవర్ కి స్వల్ప గాయాలు మాత్రమే అయ్యాయి. ఎవరికి ప్రాణహాని జరగలేదు.

# ఉన్నత విద్య -2020-21 మీద అఖిల భారత సర్వే విడుదల చేసిన విద్యా మంత్రిత్వశాఖ

న్యూఢిల్లీ, జనవరి 30:భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఉన్నత విద్య -2020-21 మీద అఖిల భారత సర్వే విడుదల చేసింది. ఈ మంత్రిత్వ శాఖ 2011 నుంచి ఉన్నత విద్య మీద అఖిల భారత సర్వే జరుపుతూ వస్తోంది. ఇందులో భారత భూభాగంలోని అన్ని ఉన్నత విద్యా సంస్థల సమాచారమూ ఉంటుంది. విద్యార్థుల చేరికలు, ఉపాధ్యాయుల సమాచారం, మౌలిక సదుపాయాల సమాచారం, ఆర్థిక సంబంధమైన సమాచారం ఇందులో ఉంటాయి. మొట్ట మొదటి సారిగా ఉన్నత విద్యా సంస్థలు వెబ్ డేటా కాప్చర్ ఫార్మాట్ లో ఆన్ లైన్ వేదిక ద్వారా అందించాయి. దీన్ని నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ కేంద్రం ద్వారా ఉన్నత విద్యాశాఖ నిర్మించింది.

సర్వే ముఖ్యాంశాలు ఇవి:

ఉన్నత విద్యా సంస్థలలో చేరికలు 2019-20 లో 3.85 కోట్లు ఉండగా 2020-21 లో అది 4.114 కోట్లకు పెరిగింది. 2014-15 నాటి నుంచి చేరికలలో 72 లక్షల (12%) పెరుగుదల నమోదు చేసుకుంది.

మహిళల చేరికలు 2019-20 లో 1.88 కోట్లు కాగా, 2019-20 నాటికి 2.01 కోట్లకు చేరింది. 2014-15 తో పోల్చుకున్నప్పుడు 44 లక్షల మంది పెరుగుదల (28%) నమోదైంది. మొత్తం చేరికలలో మహిళలావాటా 2014-15 లో 45% ఉండగా 2020-21 నాటికి అది పెరిగి 49% అయింది.

2011 జనాభా లెక్కల ప్రకారం 18-23 వయోవర్గంలో చేరికలు 25.6% ఉండగా 2019-20 నాటికి అది 27.3 శాతానికి పెరిగింది.

2019-20 తో పోల్చుకున్నప్పుడు 2020-21 లో గిరిజన విద్యార్థుల స్థూల చేరికల నిష్పత్తి 1.9 పాయింట్లు పెరగటం గమనార్హం.

2017-18 నుంచి మహిళల స్థూల చేరికల నిష్పత్తి పురుషులని దాటిపోయింది. లింగ భేద సూచీలో మహిళల స్థూల చేరికల నిష్పత్తితో, పురుషుల చేరికల నిష్పత్తిని పోల్చినప్పుడు అది 2017-18 లో 1 ఉండగా 2020-21 నాటికి 1.05 కు పెరిగింది.

ఎస్సీ విద్యార్థుల చేరిక 2014-15 లో 46.06 లక్షలు, 2019-20 లో 56.57 లక్షలు ఉండగా 2020-21 లో 58.95 లక్షలు అయింది.

ఎస్టీ విద్యార్థుల చేరిక 2014-15 లో 16.41 లక్షలు కాగా 2019-20 లో 21.6 లక్షలు, 2020-21 లో 24.1 లక్షలకు పెరిగింది.

ఎస్టీ విద్యార్థుల సగటు వార్షిక చేరికలు 2007-08 నుంచి 2014-15 వరకు 75,000 ఉండగా 2014-15 నుంచి 2020-21 కి అది 1లక్షకు చేరింది.

ఓబీసీ విద్యార్థుల చేరికలు కూడా 2020-21 లో 6 లక్షలు పెరిగి1.48 కోట్లకు చేరాయి. అది 2019-20 లో 1.42 కోట్లు ఉండేది. ఓబీసీ విద్యార్థుల చేరికలలో 2014-15నుంచి చెప్పుకోదగ్గ పురోగతి ఉంది. దాదాపు 36 లక్షలమంది (32%) పెరిగారు.

ఈశాన్య రాష్ట్రాలలో మొత్తం విద్యార్థుల చేరికలు 2014-15 లో 9.36 లక్షలు కాగా 2020-21 లో అది 12.06 లక్షలకు పెరిగాయి.

ఈశాన్య రాష్ట్రాలలో మహిళా విద్యార్థుల చేరికలు 2020-21 లో 6.14 లక్షలు. ఇది పురుషుల చేరికల సంఖ్య 5.92 లక్షలకంటే ఎక్కువ. (ప్రతి 100 మంది పురుషులకూ 104 మంది మహిళలున్నట్టు నికర చేరికల నిష్పత్తి చెబుతోంది.) మొట్టమొదటి సారిగా 2018-19 లో పురుషులకంటే మహిళల చేరికలు పెరగటం మొదలై అదే ధోరణి కొనసాగుతోంది.

దూరవిద్యలో చేరికలు 45.71 లక్షలు (అందులో 20.9 లక్షలమంది మహిళావిద్యార్థులు). ఇది 2019-20 తో పోల్చుకుంటే సుమారు 7 శాతం పెరిగినట్టు. 2014-15 తో పోల్చినప్పుడు 20 శాతం పెరిగినట్టు.

చేరిన విద్యార్థుల సంఖ్యలో మొదటి ఆరు రాష్ట్రాలు – ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్

ఉన్నత విద్య మీద 2020-21 అఖిలభారత సర్వే ప్రకారం మొత్తం విద్యార్థులలో దాదాపు 79.06% మంది డిగ్రీ స్థాయిలో చేరినవారు కాగా 11.5 % మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి కోర్సుల్లో చేరినవారు.

డిగ్రీ స్థాయి కోర్సుల్లో అన్నిటికంటే ఎక్కువగా ఆర్ట్స్ లో 20.56%, ఆ తరువాత సైన్స్ లో 15.5%, కామర్స్ లో 13.9%, ఇంజనీరింగ్ లో 11.9% చేరారు.

అదే పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో అయితే అత్యధికంగా సామాజిక శాస్త్రాలలో 20.56% మంది, ఆ తరువాత సైన్స్ లో 14.83% మంది చేరారు.

మొత్తం చేరికలలో 55.5 లక్షలమంది సైన్స్ లో చేరగా వాళ్ళలో 26 లక్షలమంది పురుషులు. వారికంటే ఎక్కువగా మహిళల సంఖ్య 29.5 లక్షలుగా నమోదైంది.

ప్రభుత్వ విశ్వవిద్యాలయాల వాటా 59% కాగా చేరికల వాటా 73.1% నమోదైంది. ప్రభుత్వ కళాశాలల వాటా 21.4% కాగా చేరికల వాటా 34.5% నమోదైంది.

జాతీయ ప్రాధాన్యమున్న సంస్థల లో చేరికలు 2014-15 తో పోల్చుకుంటే 2020-21 నాటికి దాదాపు 61% పెరిగాయి.

రక్షణ, సంస్కృతి, బయోటెక్నాలజీ, ఫోరెన్సిక్, డిజైన్, క్రీడల వంటి ప్రత్యేకాంశాల విశ్వవిద్యాలయాలలో చేరికలు 2014-15 నుంచి 2020-21 నాటికి పెరిగాయి.

ఉత్తీర్ణత కూడా పెరిగింది. 2019-20 లో 94 లక్షలుండగా 2020-21 లో 95.4 లక్షలకు పెరిగింది.

ఉన్నత విద్యా సంస్థలలో 2020-21 లో వివిధ మౌలిక సదుపాయాల అందుబాటు :

గ్రంథాలయాలు (97%)

ప్రయోగశాలలు (88)

కంప్యూటర్ కేంద్రాలు (91%, 2019-20 లో 86%)

నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు (61%, 2019-20 లో 58%)

నేషనల్ నాలెడ్జ్ నెట్ వర్క్ తో అనుసంధానత (2019-20 లో 34% కాగా ఇప్పుడు 56%)

సంస్థల సంఖ్య

మొత్తం నమోదైన విశ్వ విద్యాలయాలు, విశ్వవిద్యాలయ హోదా ఉన్న సంస్థలు 1,113 కాగా కళాశాలలు 43,796. స్వయంప్రతిపత్తి ఉన్న ప్రత్యేక సంస్థలు 11,296.

2020-21లో విశ్వవిద్యాలయాల సంఖ్య 70 పెరిగింది. కళాశాల సంఖ్య 1,453 పెరిగింది.

2014-15 నుంచి 353 విశ్వవిద్యాలయాలు పెరిగాయి. అంటే, పెరుగుదల శాతం 46.4% గా నమోదైంది. జాతీయ ప్రాధాన్యమున్న సంస్థలు 2014-15 లో 75 ఉండగా ఇప్పుడు దాదావు రెట్టింపై 2020-21 లో 149 అయింది

2014-15 తరువాత ఈశాన్య రాష్ట్రాలలో 191 కొత్త ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటయ్యాయి.

విశ్వవిద్యాలయాలు అత్యధికంగా ఉన్న రాష్ట్రాలు : రాజస్థాన్ (92), ఉత్తరప్రదేశ్ (84), గుజరాత్ (83)

2014-15 నుంచి 2020-21 మధ్య సగటున ఏటా 59 చొప్పున విశ్వవిద్యాలయాలు అదనంగా వచ్చాయి. 2007-08 నుంచి 2014-15 మధ్య ఇది 50 చొప్పున ఉండేది.

17 విశ్వవిద్యాలయాలు (14 ప్రభుత్వ ఆధ్వర్యంలో) 4,375 కళాశాలలు కేవలం మహిళల కోసమే ఉద్దేశించినవి

కళాశాలల సాంద్రత, అంటే అర్హతగల జనాభా (18-23 వయోవర్గం) లో ప్రతి లక్షమందికి కళాశాలల సంఖ్య 31 గా ఉంది. 2014-15 లో ఇది 27.

అత్యధిక కళాశాల సాంద్రత ఉన్న రాష్ట్రాలు: కర్ణాటక(62), తెలంగాణ(53), కేరళ (50), హిమాచల్ ప్రదేశ్ (50), ఆంధ్రప్రదేశ్ (49), ఉత్తరాఖండ్ (40), రాజస్థాన్(40), తమిళనాడు (40)

అత్యధిక కళాశాలలున్న 8 జిల్లాలు: బెంగళూరు అర్బన్ (1058), జైపూర్ (671), హైదరాబాద్ (488), పూణే(466), ప్రయాగ రాజ్ (374), రంగారెడ్డి (345), భోపాల్ (327), నాగపూర్ (318)

అత్యధిక సంఖ్యలో కళాశాలలున్న రాష్ట్రాలు: ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్

గ్రామీణ ప్రాంతాలలో 43% విశ్వవిద్యాలయాలు, 61.4% కళాశాలలు నెలకొని ఉన్నాయి. బోధనాసిబ్బందిమొత్తం బోధనా సిబ్బంది 15,51,070 కాగా వారిలో 57.1% మంది పురుషులు, 42.9% మంది మహిళలుప్రతి 100 మంది పురుష అధ్యాపకులకూ మహిళా అధ్యాపకుల సంఖ్య 2014-15 లో 63 ఉండగా 2020-21 నాటికి అది 75 కు పెరిగింది.

# ముంబైలోని కేవీఐసీలో ఖాదీ ఫెస్ట్ 2023 ప్రారంభం



న్యూఢిల్లీ, జనవరి 30:ముంబైలోని కేవీఐసీ ప్రధాన కార్యాలయంలో ఖాదీ ఫెస్ట్ 2023 ప్రారంభమయ్యింది. 2023 జనవరి 27 నుంచి ఫిబ్రవరి 24 వరకు జరిగే ప్రదర్శనను కేవీఐసీ చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో కేవీఐసీ సీఈవో శ్రీ వినీత్ కుమార్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం మాట్లాడిన శ్రీ మనోజ్ కుమార్ దేశంలో వెనుకబడిన, పేద వర్గాలకు చెందిన ప్రజలకు జీవనోపాధి కల్పించే బాధ్యతను కేవీఐసీ స్వీకరించింది అని అన్నారు. ప్రదర్శనలు, ఎగ్జిబిషన్ ద్వారా వేలాది మంది చేనేత కళాకారులు ఉత్పత్తి చేస్తున్న వస్తువులు ప్రజలకు పరిచయం అవుతాయని అన్నారు. దీని ద్వారా ఖాదీ సంస్థలు,పీఎంఈజిపి, ఎస్ ఎఫ్ యు ఆర్ టి ఐ లాంటి సంస్థలు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు దేశంలో మాత్రమే కాకుండా విదేశాలలో కూడా జరగాలని ఆయన సూచించారు.

ఖాదీ, గ్రామీణ వస్తువులను కొనుగోలు చేయాలని దేశ ప్రజలకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుకు అనూహ్య స్పందన కనిపించిందని అనాన్రు. ప్రధానమంత్రి పిలిపు తర్వాత వస్తువుల అమ్మకాలు పెరిగాయని వివరించారు. ' స్థానికులకు సాధికారత, స్థానికం నుంచి ప్రపంచానికి చేరాలి 'అన్న ప్రధానమంత్రి కలను సాకారం చేయుడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల జీవన స్థితిగతులు మెరుగు పరిచేలా విధులు నిర్వహించాలని సంస్థ ఉద్యోగులకు శ్రీ మనోజ్ కుమార్ సూచించారు.

ఢిల్లీలో నవంబర్ నెలలో జరిగిన ఐఐటిఎఫ్ -22 లో రికార్డు స్థాయిలో ఖాదీ అమ్మకాలు జరిగాయని అన్నారు. ఈ ఏడాది అక్టోబర్ 2న ఢిల్లీ ఖాదీ ఇండియా అవుట్ లెట్ ఒకే రోజున 1.34 కోట్ల రూపాయల వ్యాపారం సాగించి సరికొత్త రికార్డు సృష్టించిందని ఆయన వివరించారు. గత ఏడాది దేశం లక్ష 15 వేల కోట్ల రూపాయలు విలువ చేసే ఖాదీ, గ్రామీణ ఉత్పత్తుల వ్యాపారం జరిగింది. ఖాదీ ఫెస్ట్22 లో 3.03 కోట్ల రూపాయల విలువ చేసే విక్రయాలు జరిగాయని ఆయన వివరించారు.

ఖాదీ వస్తువులను గుర్తించి గౌరవించి కొనుగోలు చేయాలని శ్రీ మనోజ్ కోరారు కార్యక్రమంలో నాగాలాండ్ కు చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత నీహునునో సోర్హీ, కేరళకు చెందిన శ్రీ వి.వీ. అప్పుకుట్టాన్ లను సన్మానించారు.

ఈ ఖాదీ ఫెస్ట్, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఇన్ స్టిట్యూషన్స్, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ కు అనుబంధంగా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పీఎంఈజీపీ యూనిట్లు తమ ఉత్పత్తులను ప్రదర్శన, అమ్మకాల కోసం ప్రదర్శిస్తున్నాయి. కాటన్ ఖాదీ, ఖాదీ సిల్క్, పష్మినా, పాలీ వస్త్ర, పటోలా సిల్క్, కలంకారీ చీరలు, కంజీవరం సిల్క్, లైట్ వెయిట్ సాఫ్ట్ సిల్క్ చీరలు, తుస్సార్ సిల్క్, ఫుల్కారీ డ్రెస్ మెటీరియల్స్ మరియు ఖాదీ వస్త్రాలతో తయారు చేసిన ఇతర ఆకర్షణీయమైన దుస్తులు, మధుబని ప్రింట్స్, డ్రై ఫ్రూట్స్, టీ, కహ్వా, బ్యూటీ హెర్బల్, ఆయుర్వేద ఉత్పత్తులు, తేనె ఉత్పత్తులు, చేతితో చేసిన కాగితం ఉత్పత్తులు, గృహ అలంకరణ ఉత్పత్తులు, వెదురు ఉత్పత్తులు, కార్పెట్లు, కలబంద ఉత్పత్తులు, తోలు ఉత్పత్తులు మరియు అనేక ఇతర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి

# జీ-20 అంతర్జాతీయ ఆర్థిక నిర్మాణం వర్కింగ్ గ్రూప్ సమావేశం చండీగఢ్‌లో జరుగుతుంది



న్యూఢిల్లీ, జనవరి 30:భారతదేశం అధ్యక్షతన జీ-20 యొక్క మొదటి అంతర్జాతీయ ఆర్థిక నిర్మాణం వర్కింగ్ గ్రూప్ సమావేశం 2023 జనవరి 30-31 తేదీలలో చండీగఢ్‌లో జరుగుతుంది. ఈ సమావేశాన్ని కేంద్ర వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ప్రారంభిస్తారు. మంత్రి శ్రీ పశుపతి కుమార్ పరాస్. రేపు ప్రారంభమయ్యే సమావేశానికి ముందు శ్రీ తోమర్ ఈ సాయంత్రం చండీగఢ్ చేరుకున్నారు, అక్కడ పంజాబ్ మరియు హర్యానా నుండి సాంస్కృతిక ప్రదర్శనలతో ఆయనకు స్వాగతం పలికారు.

అంతర్జాతీయ ఆర్థిక నిర్మాణం వర్కింగ్ గ్రూప్ జీ-20 ఫైనాన్స్ ట్రాక్‌లోని ముఖ్యమైన వర్కింగ్ గ్రూపులలో ఒకటి, ఇది అంతర్జాతీయ ఆర్థిక నిర్మాణాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెడుతుంది. బలహీనమైన దేశాలు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లను పరిష్కరించడం కూడా దీని లక్ష్యం. జీ-20 సభ్య దేశాలు,

ఆహ్వానించబడిన దేశాలు మరియు అంతర్జాతీయ సంస్థల నుండి సుమారు 100 మంది ప్రతినిధులు రెండు రోజుల సమావేశంలో పాల్గొంటారు. రెండు రోజుల సమావేశంలో చర్చలను ఆర్థిక మంత్రిత్వ శాఖ మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అలాగే అంతర్జాతీయ ఆర్థిక నిర్మాణం వర్కింగ్ గ్రూప్ - ఫ్రాన్స్ మరియు దక్షిణ కొరియా సహ-అధ్యక్షులు సంయుక్తంగా మోడరేట్ చేస్తారు.

అంతర్జాతీయ ఆర్థిక నిర్మాణం యొక్క స్థిరత్వం మరియు సమన్వయాన్ని పెంపొందించే మార్గాలను మరియు 21వ శతాబ్దపు ప్రపంచ సవాళ్లను ఎలా ఎదుర్కోవాలనే దాని గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ సమావేశంలో పేద మరియు బలహీన దేశాలకు గరిష్టంగా సహాయం చేయడానికి మార్గాలను కనుగొనడంపై దృష్టి పెడుతుంది. జనవరి 30న జరగనున్న జీ-20 వర్కింగ్ గ్రూప్ సమావేశం సందర్భంగా, 'సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీలు (అఃఆఅలు): అవకాశాలు మరియు సవాళ్లు' అనే పేరుతో జీ-20 ఈవెంట్ కూడా నిర్వహించబడుతుంది. ఈవెంట్ యొక్క లక్ష్యం దేశ అనుభవాలను పంచుకోవడం మరియు సీ బీ డీ సీల యొక్క విస్తృత సమస్యల గురించి లోతైన అవగాహనను అభివృద్ధి చేయడం. ఈ సమావేశానికి ముందు, చండీగఢ్‌లో నగరం అంతటా అనేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి, ఇది భారతదేశం అధ్యక్షతన జరిగే జీ-20 ఈవెంట్‌లలో విస్తృతమైన 'ప్రజల భాగస్వామ్యం' మరియు ఆసక్తిని సూచిస్తుంది.

2023 జనవరి 25న చండీగఢ్‌లో "సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీలు: భారత దేశ కార్యక్రమం" అనే అంశంపై ఒక సెమినార్‌ను పూర్వగామిగా నిర్వహించడం జరిగింది. ఈ ఈవెంట్‌లు 2023లో భారతదేశం యొక్క జీ-20 అధ్యక్ష పదవి మరియు దాని థీమ్ "వసుధైవ కుటుంబం" లేదా "ఒక భూమి - ఒక కుటుంబం - ఒక భవిష్యత్తు"గురించి అవగాహన కల్పించడం జరిగింది.

భారతదేశం యొక్క జీ-20 అధ్యక్ష హోదా సమయంలో, ఈ వర్కింగ్ గ్రూప్ మార్చి, జూన్ మరియు సెప్టెంబరులో భారత అధ్యక్షునిగా నిర్ణయించబడిన ప్రాధాన్యతలపై చర్చలను కొనసాగించడానికి సమావేశమవుతుంది. ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ ఆర్కిటెక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో జరిగే చర్చలు భారతదేశం యొక్క జీ-20 ఫైనాన్స్ ట్రాక్ కింద సంబంధిత ప్రాధాన్యతలపై కీలక చర్చలపై జీ-20 ఆర్థిక మంత్రులు మరియు సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌లకు (ఈఓఅఃఉబ) తెలియజేస్తాయి. జీ-20 ఆర్థిక మంత్రులు మరియు సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల మొదటి సమావేశం 24-25 ఫిబ్రవరి 2023 తేదీలలో బెంగళూరులో జరగనుంది

# తెలంగాణ బడ్జెట్‌లో దేనికెంత? రాబడి ఎలా?

హైదరాబాద్, జనవరి 30:మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలతో అలరారేలా సరికొత్త పంథాలో తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ చివరి అంకానికి చేరుకున్నది. దళితబంధుకు రూ.20 వేల కోట్లతోపాటు, కొత్తింటి పథకానికి రూ.18 వేల కోట్లు, నిరుద్యోగ భృతి, ఆసరా పింఛన్ల పెంపుతోపాటు, పెళ్లి మంటపంలోనే కొత్త జంటలకు ఆర్థిక సాయం అందించేలా కల్యాణలక్ష్మికి మరిన్ని నిధుల పెంపు దిశగా బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరుగు తోంది. రైతుబంధుకు రూ.16 వేల కోట్లు, కేసీఆర్ కిట్‌కు, పౌష్టి కాహార పథకానికి రూ.1000 కోట్లు కేటాయించనున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకానికి రూ.3 వేల కోట్లు కేటాయింపులు చేయనున్నట్లు సమాచారం. ఆసరా పింఛన్లు రూ.12 వేల కోట్లకు మించనున్నాయి. రానున్న బడ్జెట్‌లో సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వనున్న ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్ల వంటి పథకంతోపాటు, గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక పథకం ప్రకటించనుంది. కేసీఆర్ పోషకాల కిట్‌కు, ఆరోగ్య సంరక్షణ కిట్‌లకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించనున్నారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపలి గ్రామాల్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం, జలమం డలి ఉచిత నీటి పథకానికి, వైద్య,ఆరోగ్య శాఖకు రూ.15 వేల కోట్లు కేటాయించనున్నట్లు తెలిసింది. అద్భుత ఆర్థిక క్రమశిక్షణతో ఆర్థిక పురోగమనంలో ఉన్న తెలంగాణకు కేంద్ర షరతులు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి శరాఘాతంగా పరిణ మిస్తున్నాయి. రాష్ట్రాల హక్కుగా ఉన్న స్టేట్ డెవలప్ మెంట్ లోన్లపై ఆంక్షలతో అప్పులను తెచ్చుకునేందుకు కేంద్ర అనుమతి అవసరమన్న కొత్త సవరణతో సరికొత్త చిక్కులకు కేంద్రం తెరతీసింది.

ఇలా తెలంగాణకు రూ.53 వేల కోట్ల రుణాల్లో రూ.15 వేల కోట్ల మేర రుణ పరిమితిని తగ్గించనుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. తాజాగా రాష్ట్రంలో వరదల కారణంగా వాగులు, వంకలు, ప్రాజెక్టులు, నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక భారీగా పేరుకుపోయింది. దీంతో కొత్తగా ఇసుక రీచ్‌ల వేలం, రాయల్టిట పెంపుతోపాటు, నిరుపయోగ భూములు 32 జిల్లాల్లో గుర్తిం చిన వివరాల సేకరణ, అమ్మకం, రాజీవ్ స్వగృహ ఇండ్లు, కార్పొ రేషన్ పరిధిలోని భూముల అమ్మకం, దిల్‌కు సంబంధించిన భూములపై ఉన్న కేసును పరిష్కరించుకుని వీటి విక్రయాల దిశగా ఆలోచనలతోపాటు, గతంలో భూములు, ఇండ్లు, ప్లాట్ల మార్కెట్ విలువలను రెండేళ్లకు పట్టణాల్లో, మూడేళ్ల కోసారి గ్రామీణ ప్రాంతాల్లో సవరించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం ఇటీవలే సవ రించింది. ఎప్పుడైనా మార్కెట్ విలువలను పెంచుకునేందుకు వీలుగా ఈ నిర్ణ యం తీసుకోగా మరోసారి మార్కెట్ విలువల సవరణకు ఉన్న అవకాశాలను, సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నారు. తాజాగా స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖలో ఎల్ఆర్ఎస్‌లేని, అనుమతిలేని లే అవుట్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం, సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో రాబడి తగ్గిపోవడంతో దీనిపై పున: సమీక్ష చేయనున్నట్లు తెలిసింది. అదేవిధంగా పలు శాఖల్లో పేరుకుపోయిన బకాయిలు, వన్‌టైం సెటిల్‌మెంట్లకు ఉన్న అవకాశాలు, కేంద్రం వద్ద ఉన్న బకాయిలను వసూలు చేసుకునే అవకాశాలతో బడ్జెట్‌లో అంచనాలను ప్రతిపాదించనున్నారు.

రైతు రుణమాఫీ, రైతుబంధులతోపాటు కొత్తగా సామాజిక పింఛన్ల పెంపుతో ఖజానాపై మరింత భారం పడనుంది. ఇప్పటివరకు లోటు ప్రభావం పడకుండా నెట్టుకొచ్చిన ప్రభుత్వానికి తాజా విపత్కర పరిస్థితిని ధీటుగా ఎదుర్కొనేం దుకు నిధుల సమీకరణ, అత్యవసర వ్యయాలు, వడ్డీలు, రుణాల రీపేమెంట్ వంటివి అతిపెద్ద సవాలుగా మారాయి. రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ఆస్తి పన్ను పెంచాలనే ప్రభుత్వ ప్రతిపాదన గత కొంత కాలంగా ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఇప్పటికే కార్పొరేషన్ల పేరుతో చేసిన గ్యారంటీ అప్పులను నిలిపివేయగా తుది దశలో ఉన్న ప్రాజె క్టులు, ఇతర అవసరాలకు నిధుల సమన్వయం రాష్ట్ర ప్రభు త్వానికి కత్తీమద సాముగా మారింది. ఇంతటి విషమ సమ యంలో ప్రజలపై భారం మోపకుండా, కొత్త పన్నులు వేయ కుండా సంపద పెంచి సరికొత్త రీతిలో ఆర్థిక సర్దుబాటు దిశగా కార్యాచరణ చేస్తోంది. కేంద్రం వద్ద ఉన్న పెండింగ్ జీఎస్టీ బకాయిలు, జీఎస్టీ రిజిస్ట్రేషన్ల పేరుతో ఏపీకి తరలిన నిధులు, ఇతర ఆదాయాలను ఒడిసిపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించుకుంటోంది.

ఖర్చుల పెరుగుదలతో ఆర్థిక భారం

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన అనేక కార్య క్రమాలు, చర్యలతో గడచిన ఐదారేళ్లుగా ఆర్థిక సుస్థిరతను కొనసాగించుకుంటూ ముందుకు సాగు తోంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేనంతగా వ్యయాలు, వేత నాలతో సతమతమవుతూనే అంతే గొప్పగా ఆర్థిక స్థిరత్వానికి ముందుచూపుతో కీలక చర్యలు తీసుకుంటున్నది. గతేడాది కంటే రూ.1500 కోట్లు అదనంగా ఒక్క ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పింఛన్లపైనే భారం పెరిగినప్పటికీ పీఆర్సీ ప్రకటన వంటి అంశాల్లో జాప్యం చేయలేదు. అంతేస్థాయిలో ఇతర వ్యయాలు కూడా భారీగా పెరగ్గా, రాబడిని అంతకంతకూ పెంచుకునేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది.

# ఆడబిడ్డ పెళ్లికి ఇబ్బందులు వద్దనే కళ్యాణలక్ష్మి -ఎమ్మెల్యే దాసరి



కరీంనగర్, జనవరి 30:: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క ఆడబిడ్డ తల్లిదండ్రులు పెళ్లికి ఇబ్బందులు పడవద్దనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కళ్యాణ లక్ష్మి పథకాన్ని అందిస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండలంలోని కళ్యాణలక్ష్మి షాదీ ముబాకర్ లబ్ధిదారులకు స్థానిక వైశ్య భవన్ లో చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ?. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశ పెడుతూ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకువచ్చిన గొప్ప నేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. రైతులకు సంక్షేమ పథకాలతో పాటు ఆడబిడ్డల పెళ్ళికి లక్ష 116 రూపాయలను అందిస్తూ.. వారు గర్భం దాల్చినప్పటి నుండి ప్రభుత్వమే వారిని కంటికి రెప్పలా కాపాడుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వసతులు పెరిగాయని ప్రస్తుతం ప్రైవేటు వైద్యశాల కన్నా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగిందని గర్భం దాల్చినప్పటి నుండి ప్రతి నెల ఉచితంగా మందులు పంపిణీ చేస్తూ వారి ఇంటి వద్దనే వారికి పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఆడబిడ్డల ప్రసవాలకు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్టును అందిస్తూ ఆడబిడ్డకు 13000 మగ బిడ్డకు 12000 అందించి ఇంటిదగ్గర దింపుతున్నారని, అలాంటి గొప్ప పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి దేనన్నారు.

చిన్నారులకు సైతం ప్రభుత్వ మే అన్ని పరీక్షలు నిర్వహించి మందులను అందిస్తుందని పెన్షన్లు సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వం అందినని ఏ ఒక్క పేదవారు ఆసుపత్రి ఖర్చులకు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆస్పత్రిల లో చికిత్సలు అందిస్తూ ఎల్ఓసిలు అందిస్తున్నారన్నారు. పేద ప్రజల కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పేద ప్రజల కళ్ళల్లో ఆనందం నింపడమే ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు లక్ష్యమని భారతదేశం మొత్తం ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పాలనను కోరు కొంటుంద న్నారు. రానున్న రోజుల్లో దేశవ్యాపంగా పథకాలను ప్రవేశ పెట్టేందుకు బీఆర్ఎస్ అవతరించిందని ప్రజలందరూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు అండగా నిలవాలన్నారు. గతంలో పరిపాలించిన ఏ ఒక్కరూ ప్రజల సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని ప్రస్తుతం కలబొల్లి మాటలు చెప్పుతూ ప్రజల వద్దకు వస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. అనంతరం ఒక కోటి 30 లక్షల 15 వేల ఎనభై రూపాయల చెక్కులు 128 కళ్యాణ లక్ష్మి రెండు షాదీ ముబారక్ లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్, కే డి సి సి బి డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కాసర్ల అనంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, భారాస పార్టీ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్, తాసిల్దార్ యాకన్న గిరిదవారిలు స్వాతి వాణి లతోపాటు మండలం లోని సర్పంచులు, ఎంపీటీసీలు, భారాస పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహాత్ముడికి ఎమ్మెల్యే జీఎంఆర్ ఘన నివాళి

మెదక్,జనవరి 30:(నేటినిజం ప్రతినిధి):అహింసా మార్గం ద్వారా ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చని నిరూపించిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని.. పటాన్ చెరు పట్టణంలోని గాంధీ థీమ్ పార్కులో గల గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. దేశానికి జాతిపిత చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ పర్యటనకు పటిష్టమైన బందోబస్తు.. సిపి సుబ్బారాయుడు

కరీంనగర్, జనవరి 30:: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటన సందర్భంగా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సర్క్యూట్ రెస్ట్ హౌస్ ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో పాటు జమ్మికుంటలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సిపి వెంట డిసిపి చంద్రమోహన్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ సీపీని కలిసిన నూతన డీసీపీలు..

వరంగల్, జనవరి 30:వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సెంట్రల్ జోన్, ఈస్ట్ జోన్ డీసీపీలుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఏ బారీ, పి కరుణాకర్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛాలను అందజేశారు.

విధి నిర్వహణలో ఎలాంటి రిమార్క్ లేకుండా రాణించాలని సీపీ సూచించారు. ఈ సందర్భంగా పలు భద్రతకు సంబంధించిన అంశాల గురించి చర్చించారు.

# శ్రీపద్మావతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ?

కరీంనగర్, జనవరి 30:: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పద్మశాలి సమాజం వారి ఆనవాయితీగా వస్తున్న శ్రీ పద్మావతి అమ్మవారికి పద్మశాలీలచే సమర్పించే తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, సారె సమర్పణ జరిగింది. ఈ శోభాయాత్ర కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ప్రారంభించారు.

టిటిడి కళ్యాణ మండపం నుండి ప్రారంభమైన శోభాయాత్ర రాజీవ్ చౌక్ మీదుగా శ్రీ వెంకటేశ్వర దేవస్థానం వరకు నిర్వహించారు. మహిళలు భక్తి భావంతో కోలాటలు, వివిధ రకాల పాటలతో నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. గోవింద నామ స్మరణతో వీధులన్నీ మారుమోగిపోయాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ కుల నాయకులు మెతుకు సత్యం, హరికృష్ణ, ఎలిగేటి శ్రీనివాస్, ఆంజనేయులు, గజవెల్లి కనకయ్య, వెల్దండి కనకయ్య అడిచర్ల శ్రీనివాస్, ఓడ్నాల రాజు, పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధార్వాడ్‌లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ కర్ణాటక క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా



న్యూఢిల్లీ, జనవరి 30:కేంద్ర హోం,సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ఈ రోజు ధార్వాడ్ లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ విశ్వవిద్యాలయం కర్ణాటక క్యాంపస్ కు శంకుస్థాపన చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ బసవరాజ్ బొమ్మై, కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషితో సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమిత్ షా తన ప్రసంగంలో, కర్ణాటకలోని ప్రతి జిల్లా ఈ రాష్ట్రానికే కాకుండా యావత్ భారతదేశానికి సాంస్కృతిక వారసత్వం అని అన్నారు. 1857కు పూర్వం కూడా కర్ణాటక స్వాతంత్ర్య పోరాటానికి దోహదపడిందని, ఇక్కడి నుంచి ఎందరో ప్రముఖులు భారతదేశం నలుమూలల నుంచి స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. ధార్వాడ్ అంటే అర్థం - సుదీర్ఘ ప్రయాణంలో విశ్రాంతి ప్రదేశం- అని, నేడు జాతీయ ఫోరెన్సిక్ సైన్స్ విశ్వవిద్యాలయం ప్రాంగణం భూమిపూజతో, ఇది రెండు అడుగులు ముందుకు వెళు తుందని ,దేశంలో విద్యా రంగంలో కర్ణాటక కృషికి మరింత కీర్తిని జోడిస్తుందని శ్రీ షా అన్నారు.

మన దేశంలో ఫోరెన్సిక్ సైన్స్ విభాగాన్ని ప్రారంభించిన ఘనత కేంద్ర మాజీ హోంమంత్రి లాల్ కృష్ణ అద్వానీ కి దక్కుతుందని, 2002లో అద్వానీ డైరెక్టరేట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్ సర్వీసెస్ ను స్థాపించి ఈ అంశంపై దృష్టిసారించారని అమిత్ షా గుర్తు చేశారు.

అదే సమయంలో శ్రీ నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యారని, ప్రపంచంలోనే అత్యుత్తమ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ను స్థాపించడానికి చొరవ తీసుకున్నారని శ్రీ షా చెప్పారు. ఈ ఆలోచనను ముందుకు తీసుకువెళ్లినప్పుడు ఈ అంశంపై నిపుణుల కొరత తీవ్రంగా ఉండేదని ఆయన అన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ నిపుణులు అందుబాటులో లేకపోతే క్రిమినల్ న్యాయ వ్యవస్థకు ఫోరెన్సిక్ సైన్స్ సహకారం నెరవేరదని ఆయన అన్నారు.

12వ తరగతి తర్వాత పిల్లలకు ఫోరెన్సిక్ సైన్స్ రంగంలో విద్యను అందించేందుకు వీలుగా గుజరాత్ లో గుజరాత్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని ఆ సమయంలో శ్రీ మోదీ నిర్ణయించారని చెప్పారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక ఈ విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలనే ఆలోచన తెరపైకి వచ్చిందని శ్రీ అమిత్ షా అన్నారు.నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ తొమ్మిదో క్యాంపస్ భూమిపూజ ఈ రోజు పూర్తయిందని ఆయన చెప్పారు. సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఫోరెన్సిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీఎన్ఏ ఫోరెన్సిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎన్విరాన్మెంటల్ ఫోరెన్సిక్స్, అగ్రికల్చరల్ ఫోరెన్సిక్స్ వంటి ఫోరెన్సిక్ సైన్సుకు సంబంధించిన అంశాలను ఈ క్యాంపస్ లో బోధించి ఈ రంగాల్లో నిపుణులను తయారు చేస్తామని తెలిపారు. ఫోరెన్సిక్ సైన్స్ ప్రతి క్యాంపస్ ఫోరెన్సిక్ సైన్స్ అన్ని విభాగాల పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తుందని, ఐదు సంవత్సరాల తరువాత భారతదేశం ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో ఫోరెన్సిక్ సైన్స్ నిపుణులను కలిగి ఉంటుందని అన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ మొత్తం ప్రపంచంలోనే ఒకటని, తాము ప్రారంభించిన దాని వల్ల అది కచ్చితంగా ప్రయోజనం పొందుతుందని ఆయన అన్నారు.

నకిలీ కరెన్సీ ట్రేడింగ్, హవాలా లావాదేవీలు, సరిహద్దు చొరబాట్లు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, మహిళలపై నేరాలతో నేర ప్రపంచం చాలా వేగంగా మారుతోందని, నేరగాళ్లు పోలీసుల కంటే ముందుకెళు తున్నారని, నేరస్తుల కంటే పోలీసులు రెండడుగులు ముందుంటే తప్ప నేరాల నిరోధం సాధ్యం కాదని శ్రీ అమిత్ షా స్పష్టం చేశారు.

పోలీసులు రెండడుగులు ముందుకు వేయాలంటే శిక్షల శాతాన్ని పెంచాలని, శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించి ఎన్ ఎఫ్ ఎస్ యు ఈ రంగంలో సహాయపడుతుందని ఆయన అన్నారు.

ఫోరెన్సిక్ సైన్స్ ఆధారంగా శాస్త్రీయంగా దర్యాప్తు జరిగితే తప్ప కోర్టులో దోషిని శిక్షించలేమని అన్నారు. ఇందుకోసం ఫోరెన్సిక్ సైన్స్ అధికారులు ముందుగా అన్ని నేరాల్లో 6 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ శిక్షతో నేరం జరిగిన ప్రదేశానికి చేరుకోవాలి. ఆరేళ్లకు పైగా శిక్ష పడే అన్ని నేరాల్లోనూ ఫోరెన్సిక్ సైన్స్ నిపుణుల సందర్శనను తప్పనిసరి చేసిన ఢిల్లీ తర్వాత కర్ణాటక రెండో రాష్ట్రమని చెప్పారు. భారతదేశం ప్రతి రంగంలో పురోగతి సాధిస్తున్నప్పుడు, మన సవాళ్లు కూడా పెరిగాయని, ఈ సవాళ్లకు అనుగుణంగా, మన నిపుణులను కూడా సిద్ధం చేయాల్సిన అవసరాన్ని మనం అర్థం చేసుకోవాలని శ్రీ షా అన్నారు.

శాంతిభద్రతలకు మూడు భాగాలు ఉన్నాయని, అవి పోలీసుల డొమైన్ లోని ఆచరణాత్మక శాంతి భద్రతలు, ఫోరెన్సిక్ సైన్స్ పెద్ద పాత్ర పోషించే నేర దర్యాప్తు, క్రిమినల్ జస్టిస్ వ్యవస్థను బలోపేతం చేయడం అని శ్రీ షా వివరించారు. ప్రభుత్వం త్వరలోనే ఎవిడెన్స్ యాక్ట్ ను కూడా సవరించబోతోందని ఆయన చెప్పారు. ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ యాక్టులను సవరించడం ద్వారా శాస్త్రీయ ప్రాతిపదికన శిక్షల విధానాన్ని మరింత బలోపేతం చేస్తామని, తద్వారా ఫోరెన్సిక్ సైన్స్ పరిశీలనలన్నీ నేరస్థుడిని శిక్షించడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఇది థర్డ్ డిగ్రీ యుగం కాదని, శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగానే దర్యాప్తు చేయగలమని అన్నారు. కెనడాలో 62 శాతం, ఇజ్రాయెల్ లో 93 శాతం, ఇంగ్లండ్ లో 80 శాతం, అమెరికాలో 90 శాతం శిక్షల రేటు ఉండగా మన దేశంలో 50 శాతం ఉందని చెప్పారు. భారతదేశంలో శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడాలంటే శిక్షల శాతాన్ని పెంచాలని, మన క్రిమినల్ జస్టిస్ వ్యవస్థను ఫోరెన్సిక్ సైన్స్ చేసే దర్యాప్తుతో అనుసంధానం చేయాలని, కొన్ని ఘోరమైన నేరాలకు ఫోరెన్సిక్ దర్యాప్తును తప్పనిసరి చేయాలని ఆయన అన్నారు.

దేశవ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ లో ఫోరెన్సిక్ సైన్స్ ఇన్వెస్టిగేషన్ తప్పనిసరి చేయాలంటే 9 ఏళ్లలో 8000 నుంచి 10 వేల మంది ఫోరెన్సిక్ సైన్స్ నిపుణులు అవసరమన్నారు. నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ స్థాపనకు ముందు గుజరాత్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ సామర్థ్యం 500గా ఉండేది, ఈ లక్ష్యాన్ని సాధించలేకపోయింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్శిటీ క్యాంపస్ లను క్రమంగా ప్రారంభించిన తర్వాత క్రిమినల్ జస్టిస్ వ్యవస్థను బలోపేతం చేయడంలో దేశానికి సేవలందించే 10,000 మంది నిపుణులు తప్పకుండా వస్తారని ఆయన అన్నారు.

ఫోరెన్సిక్ సైన్స్ రంగంలో భారత ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని కేంద్ర హోం మంత్రి తెలిపారు. చండీగఢ్ లో అత్యాధునిక డీఎన్ ఏ అనాలిసిస్ ల్యాబ్ ను ఏర్పాటు చేశామని, వీటితో పాటు పుణె సీఎఫ్ ఎస్ ఎల్ ను రూ.62 కోట్లతో, గౌహతి సీఎఫ్ ఎస్ ఎల్ ను రూ.50 కోట్లతో, భోపాల్ సీఎఫ్ ఎస్ ఎల్ ను రూ.53 కోట్లతో, కోల్ కతా సీఎఫ్ ఎస్ ఎల్ ను రూ.88 కోట్లతో ఆధునీకరించామని తెలిపారు. ఢిల్లీ, భోపాల్, గోవా, త్రిపుర, పుణె, మణిపూర్, గౌహతిలలో ఎన్ఎఫ్ఎస్ యు దేశవ్యాప్తంగా క్యాంపస్లను ప్రారంభించిందని, నేడు ధార్వాడ్ లో ఒక క్యాంపస్ ప్రారంభమైందని, ఇది కర్ణాటక యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని, కర్ణాటకలో శాంతిభద్రతలను కాపాడటం ద్వారా నేరాల నుండి ప్రజలను రక్షించడంలో సహాయపడుతుందని ఆయన అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా నేరాలను గుర్తించడంలో ఎన్ ఎఫ్ ఎస్ యూ సేవలందించేందుకు వీలుగా 70కి పైగా దేశాలు, వివిధ సంస్థలతో ఎన్ ఎఫ్ ఎస్ యూ 158కి పైగా అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుందని ఆయన చెప్పారు. ఫోరెన్సిక్ సైన్స్ విశ్వవిద్యాలయం పిల్లలకు విద్యను అందించడానికి ,శిక్షణ పొందిన మానవ శక్తిని సృష్టించడానికి మాత్రమే కాకుండా ఫోరెన్సిక్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. 1.5 కోట్ల వేలిముద్రల డేటాతో నాఫిస్ యాప్ ను ఇటీవల ప్రారంభించామని చెప్పారు. ప్రారంభించిన మూడు నెలల్లోనే 22 ఏళ్ల నాటి కేసుతో సహా 10 వేల కేసులను తక్షణమే పరిష్కరించినట్లు తెలిపారు.

దీన్ని మరింత బలోపేతం చేస్తామని, ఇందుకోసం ఖైదీల వేలిముద్రలను భద్రపరిచేందుకు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరోలో శాస్త్రీయ ఏర్పాటు చేశామని తెలిపారు. కర్ణాటక తరహాలో దేశవ్యాప్తంగా ఫోరెన్సిక్ సైన్స్ సేవలకు ప్రాధాన్యం ఇస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి 206 మంది సీన్ ఆఫ్ క్రైమ్ ఆఫీసర్స్ (సోకో)లను నియమించారని, రాబోయే రోజుల్లో కర్ణాటకలో శాంతిభద్రతల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని ఆయన అన్నారు. కర్ణాటకలోని బెంగళూరులో ఎన్ఎఫ్ఎస్ యు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ వైల్డ్ లైఫ్ ఫోరెన్సిక్స్ ను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఈ రంగంలో కూడా భారత దేశం ప్రపంచంలో అగ్రగామిగా ఉండాలనేది ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభిమతమని శ్రీ షా అన్నారు.ధార్వాడ్ లో ప్రారంభమయ్యే ఈ విశ్వవిద్యాలయం ధార్వాడ్ యువతకు మాత్రమే కాకుండా మొత్తం ఉత్తర కర్ణాటక యువతకు ఉద్యోగావకాశాలను కల్పిస్తుందని, ఇది మొత్తం కర్ణాటకలో శాంతిభద్రతలను నిర్వహించడానికి కూడా సహాయపడుతుందని ఆయన అన్నారు.


ఉదయ సాహితి - కరీంనగర్
ఆహ్వానం
కవన సెలయేరు ఆధ్వర్యంలో...
శ్రీమతి తిరుసగరి వకుళ వాసు గారి సంపాదకత్వంలో రూపుదిద్దబడిన
త్రిదళాలు హైకూల సంకలనం
ఆవిష్కరణ సభ



తేది : 05.02.2023 ఆదివారం మ॥ 2.00 గంటలకు
గూగుల్ మీట్ అంతర్జాల వేదిక ద్వారా
ముఖ్య అతిథి :
శ్రీ భువనచంద్ర గారు, ప్రసిద్ధ సినీ గీత రచయిత
ఆవిష్కర్త :
శ్రీమతి పాలడుగు సరోజినీ దేవి గారు
జాయింట్ డైరెక్టర్ మోడల్ స్కూల్స్ డి.ఎస్.ఈ. హైదరాబాద్
సభాధ్యక్షులు :
డా॥ వైరాగ్యం ప్రభాకర్ గారు, అధ్యక్షులు, ఉదయ సాహితి, కరీంనగర్.
విశిష్ట అతిథులు :
శ్రీ దాస్యం సేనాధిపతి గారు
శ్రీ పొట్లూరి హరికృష్ణ గారు
గౌరవ అతిథులు :
శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య గారు
శ్రీ పొట్లపల్లి శ్రీనివాసరావు గారు
ఆత్మీయ అతిథులు :
శ్రీ తలతోటి పృథ్విరాజు గారు
ఆచార్య కొమర్రాజు రామలక్ష్మి గారు
పుస్తక పరిచయం :
శ్రీమతి అనూరాధ మేరుగు గారు
ఆహ్వానించువారు :
శ్రీమతి మద్దెల సరోజన
శ్రీమతి అనూశ్రీ
శ్రీమతి వెగ్గలం ఉషశ్రీ
శ్రీమతి కాసనగొట్టు స్వప్నకృష్ణ

# యూకే ప్రధాని బోరిస్ జాన్సన్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్ గట్టి వార్నింగ్?

న్యూ ఢిల్లీ జనవరి 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఉక్రెయిన్ యూరోపియన్ యూనియన్.. నాటోలో చేరేందుకు యత్నించడంపై రష్యా తొలి నుంచి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తమ మాటను పెడచెవిన పెట్టిన ఉక్రెయిన్ రష్యా గత ఏడాది ఫిబ్రవరిలో దండయాత్రకు దిగిన సంగతి తెల్సిందే. అయితే రష్యా ఉక్రెయిన్ పై యుద్ధానికి ముందు నాటి యూకే ప్రధాని బోరిస్ జాన్సన్ కు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

ఈ విషయాన్ని బోరిస్ జాన్సన్ తాజాగా వెల్లడించినట్లు బీబీసీ ఓ డాక్యుమెంటరీని ప్రసారం చేసింది. దీంతో ఈ విషయం వైరల్ గా మారడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. బీబీసీ కథనం ప్రకారం మేరకు.. ఫిబ్రవరి 24న ఉక్రెయిన్ పై రష్యా దాడికి ముందు తన కార్యాలయానికి ఒక ఫోన్ కాల్ వచ్చిందని బోరిస్ జాన్సన్ వెల్లడించారు.

ఈ సందర్భంగా ఫోన్లో తనతో మాట్లాడిన పుతిన్ బెదిరింపు ధోరణిలో మాట్లాడినట్లు పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది.బోరిస్ మిమ్మల్ని గాయపర్చడం తమ ఉద్దేశం కాదని.. అయితే మీపై మిస్సైల్ దాడి తప్పదని.. అందుకు తమకు ఒక్క నిమిషం కూడా పట్టదని పుతిన్ బోరిస్ కు వార్నింగ్ ఇచ్చినట్లు బీబీసీ తన డాక్యుమెంటరీలో ప్రసారం చేసింది. ఇదే సమయంలో ఉక్రెయిన్ నాటోలో చేరే వ్యవహారంపై ఇరువురి మధ్య హాట్ హాట్ గా డిస్కషన్ నడిచింది. ఆ సమయంలో బోరిస్ చాలా సహనంగా వ్యవహరించినట్లు గుర్తు చేసుకున్నారు.

కాగా ఉక్రెయిన్ పై రష్యా దాడికి యత్నించడాన్ని తీవ్రంగా ఖండించిన పాశ్చాత్య దేశల నేతల్లో బోరిస్ సైతం ఉన్నారు. ఈ ఘటన జరిగిన కొన్నాళ్లకు బోరిస్ జాన్సన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్ లో ప్రత్యక్షమై అందరినీ ఆశ్చర్య పరిచారు. అయితే ఉక్రెయిన్ పై రష్యా దాడి చేసిన యూకే సహా యూరోపియన్ దేశాలు ఆ దేశంపై కఠిన ఆంక్షలకు దిగిన సంగతి తెల్సిందే.

మరోవైపు బ్రిటన్లో ఆర్థిక మాంద్యం.. రాజకీయ సంక్షోభం తదితర నేపథ్యంలోనే బోరిస్ జాన్సన్ తన దవీ రాజీనామా సైతం చేయాల్సి వచ్చింది. రష్యా ఉక్రెయిన్ వార్ నేపథ్యంలో బ్రిటన్ సహా నాటో దేశాలు పరోక్షంగా ఉక్రెయిన్ కు మద్దతు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఉక్రెయిన్ సైతం రష్యాకు ధీటుగా జవాబు చెబుతుంది. ఏది ఏమైనా ఒక దేశ ప్రధానిని మరో దేశ అధ్యక్షుడు ఫోన్లో బెదిరించడం మాత్రం ఒకింత ఆశ్చర్యాన్ని కలుగజేస్తుంది.

# ఏపీ నూతన డీజీపీగా సునీల్ కుమార్..?

అమరావతి జనవరి 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఏపీలో అనుకున్నదే జరిగింది. నిన్న మొన్నటి వరకు సీఎం జగన్ కనుసన్నల్లో పనిచేశారనే విమర్శలు ఎదుర్కొన్న సీఐడీ మాజీ చీఫ్.. సునీల్ కుమార్ విషయంలో తాజాగా తాడేపల్లి వర్గాలు సంచలన వార్తలను లీకు చేశాయి. ఈ రోజు లేదా రేపట్లో.. ఆయనను రాష్ట్ర డీజీపీగా ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని తెలిపాయి. ఇటీవల.. అనూహ్యంగా సునీల్ కుమార్ను సీఐడీ విభాగం నుంచి తప్పిస్తూ.. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అయితే దీనిపై అనేక ఊహాగానాలు వచ్చాయి. ఆయన పనితీరుపై జగన్ అనుమానాలు వ్యక్తం చేస్తున్నార ని.. అందుకే ఆయనను తప్పించారని పేర్కొన్నాయి. అంతేకాదు.. జరిగిన బదిలీతీరు కూడా అలానే సాగింది. రాత్రికి రాత్రి.. అనూహ్యంగా సునీల్కుమార్ను సీఐడీ చీఫ్ పదవి నుంచి తప్పించారు. ఆ వెంటనే ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వకుండానే పక్కన పెట్టి.. డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని సూచించారు. దీంతో సునీల్కు సీఎంకు మధ్య చెడిందని సహజంగానే ఓ వర్గం ప్రచారం చేసింది.కానీ తాజాగా తాడేపల్లి వర్గాలు మీడియాకు ఇచ్చిన లీకుల ప్రకారం.. సునీల్ కుమార్ను డీజీపీగా నియమిం చనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం డీజీపీగా ఉన్న కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డిపై సీఎంజగన్ కొన్నాళ్లుగా అసంతృప్తితో ఉన్నారు. సొంత జిల్లాకు చెందిన అధికారి కావడంతో బహిరంగంగా విమర్శలు చేయించక పోయినా.. ఆయనను తప్పించాలని చూస్తున్నారని కొన్నిరోజులుగా చర్చ అయితే నడుస్తోంది.టీడీపీ దూకుడు.. జనసేనాని ఫైర్ను నియంత్రించడంలో ప్రస్తుత డీజీపీ విఫలమయ్యారనివైసీపీ నాయకు లు కూడా అంతర్గత సంభాషణల్లో పేర్కొంటున్నారు. పైగా ఎన్నికల సీజన్ కూడా వచ్చేయడంతో వచ్చే ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా ప్రతిపక్షాలపై ఉక్కుపాదం మోపగలిగే అధికారి అవసరమని కూడా నాయకులు చెబుతూఉ వస్తున్నారు. ఈ క్రమలోనే తాజాగా సునీల్ కుమార్ను డీజీపీగా నియమించనున్నారనే వార్తలకు బలం చేకూరుతోంది.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : సంగారెడ్డి కలెక్టర్ శరత్



సంగారెడ్డి, జనవరి 30: (నేటి నిజం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి (88) దరఖాస్తులను కలెక్టర్ శరత్ అదనపు కలెక్టర్లు రాజర్షి, వీరారెడ్డిలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి పెట్టుకున్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించడంపై ఆయా శాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు ఇచ్చి, ఆయా శాఖల అధికారులు అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, తమ పరిధిలో పరిష్కరించ గలిగినవి వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కానట్లయితే అందుకు కారణం సంబంధిత అర్జీదారుకు స్పష్టంగా వివరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణికి సంబంధించిన ఆయా శాఖల రిజిస్టర్ లలో అప్ డేట్ చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేయరాదన్నారు. రెవెన్యూ, వ్యవసాయం, ఉద్యాన, మార్క్ ఫెడ్,ట్రాన్స్ కో, పంచాయతి, విద్య, వైద్య ఆరోగ్యం, పశు సంవర్ధక, బిసి, గిరిజన, వికలాంగుల సంక్షేమం, హౌసింగ్, విసిబి, జిల్లా గ్రామీణాభివృద్ధి, సంగారెడ్డి మున్సిపల్ శాఖలకు అర్జీలు వచ్చాయి. భూ సమస్యల పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరీ, ఆసరా పింఛన్లు, స్వయం ఉపాధి కల్పనకు రుణం మంజూరీ, ఉపాధి చూపాలని, పిడుగు పాటు కు మరణించిన మేకలకు నష్ట పరిహారం ఇప్పించాలని, ఫ్రీడం ఫైటర్ కేటగిరీలో ఇస్తున్న పించన్ ఆగిపోయిందని, తిరిగి పునరుద్ధించాలని, తదితరాలపై అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజార్షి షా, వీరారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఒ, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేపథ్యంలో కవితను రాష్ట్రానికి పరిమితం చేయనున్నారా..?

హైదరాబాద్ జనవరి 30 (ఎక్స్ ప్రెస్ స్నేప్స్ );ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తారు..? ఎమ్మెల్యేగానా..? ఎంపీగానా..? అనే చర్చ బీఆర్ఎస్ లో హాట్ టాపిక్ గా మారింది. 2014లో టీఆర్ఎస్ తరుపున నిజామాబాద్ ఎంపీ స్థానం నుంచి పోటీ చేసి కవిత మొదటిసారి పార్లమెంట్ లో అడుగుపెట్టారు. ఆ తరువాత 2019లో జరిగిన ఎన్నికల్లో ఓడిపోయారు. అయితే ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ గా మారిన తరువాత కేసీఆర్ జాతీయ రాజకీయలపైనే దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో కవితను రాష్ట్రానికి పరిమితం చేయనున్నారా..? లేక ఢిల్లీ తీసుకెళ్తారా..? అనే చర్చ ప్రారంభమైంది. కొన్ని వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు కవితకు నిజామాబాద్ ఎంపీ టికెట్ ఖ ా య ు ు వ ు ని తెలుస్తోంది.ఎందుకంటే..?ఇప్పుడున్న పరిస్థితుల్లో నిజామాబాద్ ఎంపీగా ఉన్న అర్వింద్ పై వ్యతిరేకత వస్తోంది. ముఖ్యంగా పసుపు బోర్డుపై లిఖిత పూర్వ హామీ ఇచ్చిన అర్వింద్ పై పసుపు రైతులు అసహనంతో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయనకు ప్రత్యామ్నాయ వ్యక్తిని ఎన్నుకోవాలని చూస్తున్నారు. ఇదిలా ఉండగా గులాబీ పార్టీ ఇప్పుడు జాతీయ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. వివిధ రాష్ట్రాల నుంచి కొందరు నేతలు బీఆర్ఎస్ లో చేరేందుకు క్యూ కడుతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి బీఆర్ఎస్ బలపడే అవకాశం ఉందని అంటున్నారు. ఈ తరుణంలో అర్వింద్ కు ప్రత్యామ్నాయంగా కవితను ఫోకస్ చేసి టికెట్ ఇవ్వాలని అనుకుంటున్నారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కీలక సీట్లు సాధించి ప్రభుత్వంలో చేరితే కొన్ని డిమాండ్లను నెరవేర్చుకోవచ్చని ప్రజలకు హామీలు ఇవ్వనున్నారు.

ఒకవేళ ఎన్డీయే ప్రభుత్వం మారితే బీఆర్ఎస్ కు మరింత బలం చేకూరుతుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కు ఆ నిజామాబాద్ ఎంపీ సీటు దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక్కడ కవితకు అవకాశం ఇవ్వడం ద్వారా ఆమెను పార్లమెంట్ కు పంపియ్యొచ్చు. అవసరమైతే కేంద్ర మంత్రిని కూడ చేసే అవకాశం ఉంటుంది. అందువల్ల నిజామాబాద్ కవితకు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది. 2014లో కవిత పార్లమెంట్ కు వెళ్లిన సమయంలో ఆమెకు ఢిల్లీ పరిచయాలు బాగా పెరిగాయి. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావించగలిగారు. ఇప్పుడు బీఆర్ఎస్ నేతృత్వంలో ఆమె ఎంపీగా గెలిస్తే పార్టీని మరింత డెవలప్మెంట్ చేసే దిశగా కృషి చేస్తారని కేసీఆర్ అనుకుంటున్నారు.

అదీ గాక ఇతర ఎంపీ స్థానాలను కదిలించే ప్రసక్తే లేదు. ఇప్పటికే కేసీఆర్ సిట్టింగులకే సీట్లు అని హామీ ఇచ్చారు. అందువల్ల ప్రస్తుతానికి నిజామాబాద్ ఎంపీ స్థానం ఖాళీగా ఉండడంతో కవిత అక్కడి నుంచి పోటీ చేయడానికి డిసైడ్ అయ్యారని బీఆర్ఎస్ లో చర్చించుకుంటున్నారు.

# కుమ్మరి నరసయ్య కుటుంబానికి డాక్టర్ మోహన్ గోలి పరామర్శ

## -అండగా ఉంటానని మనోధైర్యం కల్పించిన మోహన్ గోలి



రాజన్న సిరిసిల్ల, జనవరి 30: (నేటినిజం ప్రతినిధి): మండల కేంద్రమైన కథలాపూర్ లో ఇటీవల సౌదీ లో మరణించిన కుమ్మరి నర్సయ్య కుటుంబానికి అండగా ఉంటామని అధ్య గోలి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మోహన్ గోలి హామీ ఇచ్చారు. నరసయ్య మరణ విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ గోలి మోహన్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు.

సౌదీ ఎంబసీ తో మాట్లాడి తొందరలోనే అ మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు. అనంతరం నరసయ్య కుమారుడు చదువు కొరకు ఆర్థిక సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. నరసయ్యకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు

. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో ఆ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంటే నీరజ సత్యనారాయణ, ఎంపీటీసీ గసికంటి లతవేణు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు

# ఘంటసాలకు భారతరత్న ఇవ్వాలి

## -తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు

హైదరాబాద్ జనవరి 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );శతాబ్ది గాయకుడు పద్మశ్రీ ఘంటసాల శత జయంతి ఉ




త్సవాలను ఆళ్ల సాంబయ్య ఫౌండేషన్ (పాలకోడేరు) ఆదిలీల ఫౌండేషన్ మరియు చైతన్య కళాభారతి (హైదరాబాద్) సంయుక్త ఆధ్వర్యంలో సైబర్ విండోస్ సొసైటీ క్లబ్ హౌస్ కొండాపూర్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు హాజరైనారు., ఈ సందర్భంగా వకలాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ ఘంటసాల కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయని గాయకులు సోమయాజుల సత్యవాణి, ,కందర్భ రాధా, ,అసికేసుకేష్,, వడ్డాది గోపాలకృష్ణ, , దాసి పద్మజ, ,బైరి శ్రీనివాసులు, కళ్యాణి దేశ్పాండే, డాక్టర్ షబీనా, సిహెచ్ రామ్మూర్తి, పేరూరు వెంకట సోమయ్య, సోమశేఖర్ మొదలైన వారు ఘంటసాల పాడిన పాటలు పాడి వినిపించారు. ఘంటసాల ఏకైక అవధాని డాక్టర్ రామతుల్లా తమ గానావదానంతో పుచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పి ఆశ్చర్య చేకితులను చేశారు. ఈ కార్యక్రమంలో హేమ సుందర్, సత్యనారాయణ, బాబ్జి ,శివప్రసాద్, , కందుర్ప రాధా, డి. హేమాచలం, కే.గణపతి, జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం గంటసాల జీవిత చరిత్రలోని ముఖ్యంశాలు కొన్నింటిని ప్రదర్శించారు. ఈ నాటికలో రామతుల్లా సత్యవాణి నందగోపాల్ తదితరులు నటించారు. బీసీల నాయకుడు కుమారస్వామి, బీసీ నాయకులు, ఆళ్ల సాంబయ్య ఫౌండేషన్ నిర్వాహకులు హాల్ల రామకృష్ణ, ఆదిలీల ఫౌండేషన్ చైర్మన్ , ఎస్.ఆదినారాయణ, ఘంటసాల గానావధాని డాక్టర్ రామతుల్లా, బాలకామేశ్వరరావు, కళ్యాణి దేశ్పాండే, విశాఖపట్నం కళాకారులు హృషి కేష్ రావు, రామ్మూర్తి ,పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం ప్రముఖ హాస్పిటల్ కిమ్స్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ కండక్ట్ చేసి ఉచిత పరీక్షలు నిర్వహించారు.

# తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఉత్తమాటేనా?

హైదరాబాద్ జనవరి 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణలో 24 గంటల పాటు ఉచిత విద్యుత్ కొనసాగుతుందా..? కరెంట్ కోతల్లేని గ్రామాలు ఉన్నాయా..? అంటే లేవనే అంటున్నారు రైతులు. గత కొన్ని రోజులగా ఉత్తర తెలంగాణలోని సబ్ స్టేషన్ల వద్ద రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటపొలాలకు 6 నుంచి 12 గంటల విద్యుత్ ను మాత్రమే సరఫరా చేస్తున్నారని వాపోతున్నారు. సరిగ్గా పంట చేతికొచ్చే సమయంలో కరెంట్ కట్స్ ఉండడంతో క్రాప్ నష్టాలపాలయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే ఈ విషయంపై స్థానిక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను అడిగితే తమకు పై నుంచే ఆర్డర్స్ ఉన్నాయని అందుకే టైం టూ టైం కరెంట్ సరఫరా చేస్తున్నామని అంటున్నారు. దీంతో రాష్ట్రంలో 24 గంటల ఉచిత కరెంట్ ఉత్తమాటేనా..? అంటూ రైతులు నిరాశ చెందుతున్నారు.ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ కుంటాల ఇచ్చోడతో పాటు తదితర మండలాల్లో రైతులు సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు చేశారు. గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో సబ్ స్టేషన్ ను ముట్టడించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల సబ్ స్టేషన్ వద్ద రైతులు దాదాపు గంటపాటు ఆందోళన చేశారు. మెదక్ జిల్లాలోని మనోహరబాద్ లో ఏకంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులను నిలదీశారు. సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెబుతుంటే మీరెందుకు కట్ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.వరి మొక్కజొన్న మిర్చి పంటలు వేసిన వారికి ఇప్పుడు విద్యుత్ అవసరం ఉంటుంది. పంటలకు కావాల్సిన నీరు అందించాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో కరెంట్ కోతలు విధిస్తే తాము నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.త్రీ ఫేజ్ కరెంట్ ఉదయం 5 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా చేయాలి. కానీ అర్థంతరంగా కోతలు విధిస్తున్నారని మళ్లీ ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని అంటున్నారు. అప్రకటిత కోతలతో పంటలకు నీరు తడి లేకపోవడంతో అవి దెబ్బతింటున్నాయంటున్నారు. ఇక వాణిజ్య పంటలు వేసుకున్న వారికి ఈ నష్టం తీవ్రంగా ఉంటుందని చెబుతున్నారు.ప్రభుత్వం ఉచిత విద్యుత్ అని ప్రకటించినా రైతుల నుంచి రూ.30 వసూలు చేస్తోంది. దీనిని రైతుల ఇంటి విద్యుత్ బిల్లులో జమచేస్తున్నారు. అయితే ఇప్పుడు 24 గంటల పాటు కాదు కదా.. కొన్ని గ్రామాల్లో కనీసం 12 గంటలు కూడా ఉండడం లేదని అంటున్నారు. అయితే విద్యుత్ సంస్థపై పడిన నష్టాన్ని పూడ్చుకోవడానికే కోతలు విధిస్తున్నారని అంటున్నారు. ఉచిత విద్యుత్ ప్రకటించిన తరువాత రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లు పెరిగాయి. 2022 డిసెంబర్ నాటికి వ్యవసాయ పంపుసెట్లు 26.96 లక్షలు ఉన్నాయి. వీటికి విద్యుత్ అందించడానికి ప్రభుత్వం డిస్కంలకు ఎనిమిదేళ్ల కాలంలో రూ.30.155 కోట్లు చెల్లించింది. కానీ 2020 –21 సంవత్సరంలోనే వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ అందించడానికి రూ.7565 కోట్ల మేర ఖర్చు అయినట్లు ఇటీవల విద్యుత్ నియంత్రణ మండలికి అందిన నివేదికలో ఉన్నాయి. దీంతో ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ ను పట్టించుకోవడం లేదా..? అన్న విమర్శలు వస్తున్నాయి.

# ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో దోహదపడుతుంది

## - వివేకానంద స్కూల్ డైరెక్టర్ డా. టి.లలి తా కుమారి





కరీంనగర్, జనవరి 30:: (నేటినిజం ప్రతినిధి): విద్యార్థులకు, మహిళలకుఆత్మ రక్షణకై కరాటే ఎంతోదోహదపడుతుందనివివేకానంద స్కూల్ డైరెక్టర్ డా. టి. లలి తా కుమారి అన్నారు. సోమవారం స్థానిక వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్లో జరిగిన కరాటే పోటి పరీక్షల్లో 52 మంది విద్యార్థిని , విద్యార్థులు పాల్గొని కరాటేలోని వివిధ స్థాయి బెల్టులను సాధించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వివేకానంద పాఠశాల డైరెక్టర్ డా.టి. లలితాకుమారి మాట్లాడుతూ ఈ కరాటే శిక్షణ వల్ల విద్యార్థిని , విద్యార్థులకు శారీరక దారుఢ్యం , క్రమశిక్షణ , ఆత్మరక్షణ అలవడుతాయని అన్నారు . అనంతరం డైరెక్టర్ లలి తా కుమారి,కరాటే చీఫ్ ఎగ్జామినర్ కె . వసంత్ కుమార్ పాల్గొనగా డైరెక్టర్ చేతుల మీదగా విద్యార్థిని , విద్యార్థులకు సర్టిఫికేట్స్ , బెల్టులు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు రాజశేఖర్ , రిషి కుమార్, పాల్గొన్నారు . కరాటే బెల్ట్స్ ను సాధించిన విద్యార్థిని , విద్యార్థులను డైరెక్టర్ డా.టి . లలితా కుమారి , మరియు ఉపాధ్యాయ వైస్ ప్రిన్సిపాల్ చిత్తరంజన్ బృందం అభినందించారు.

# హిస్టరీ టీవీ18 టివిలో "ఒక గ్రామానికి నీటితో శ్రేయస్సు తెస్తుంది"

హైదరాబాద్, జనవరి 30:నీటి సంరక్షణ, నిల్వ ప్రచారంలో మెట్ల బావి శతాబ్దాలుగా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి, కానీ నేటి కాలంలో



అవి మరచిపోయాయి. వారి పురాతన సూత్రాల ఆధారంగా ఆధునిక నిర్మాణం ఆంధ్రప్రదేశ్‌లోని ఒక గ్రామ జీవితాన్ని మారుస్తున్నందున ఇది త్వరలో మారవచ్చు. సమీర్ పదోర టెంపుల్ ఆఫ్ స్టెప్స్‌తో నీటి సంరక్షణను ఈ గురువారం, ఫిబ్రవరి 2వ తేదీ రాత్రి 8 గంటలకు హిస్టరీటీవీ 18లో మాత్రమే చూడండి. పాత్‌బ్రేకింగ్ ఒరిజినల్ ఫ్యాక్చువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సిరీస్ తొమ్మిదవ సీజన్ ప్రతి గురువారం రాత్రి 8 గంటలకు అసాధారణ భారతీయులు వారి అద్భుతమైన ప్రతిభను ఆకట్టుకునే, అద్భుత కథనాలతో వీక్షకులను అలరించడం, ప్రేరేపించడం ఉత్తేజపరిచే కార్యక్రమం అందజేస్తూనే ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల నేడు వర్ధిల్లుతోంది, ఆర్కిటెక్ట్ సమీర్ పదోర, పురాతన అభ్యాసాలను ఉపయోగించి గ్రామంలోని నీటి వృధా సాగునీటి సమస్యకు ఆధునిక పరిష్కారాన్ని రూపొందించారు. టెంపుల్ ఆఫ్ స్టెప్స్ అనేది పార్ట్ ల్యాండ్‌స్కేప్ పార్ట్ బిల్డింగ్, పోడి గ్రామానికి నీటిని తీసుకురావడానికి సింగిల్ కార్బెల్ మాడ్యూల్ ద్వారా సమన్వయం చేయబడింది. నీటి మౌలిక సదుపాయాలు దాదాపు 1,370,000 లీటర్ల నీటిని సేకరించగలవు.

# మహాత్మునికి ఘన నివాళి అర్పించిన అల్ఫోర్స్



రాజన్న సిరిసిల్ల, జనవరి 30: (నేటినిజం ప్రతినిధి): మహాత్మునికి ఘన నివాళి అర్పించిన అల్ఫోర్స్ స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో మహాత్మ గాంధీ సందర్భంగా ప్రపంచ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఏర్పాటు చేసినటువంటి మహాత్మ నీకు వందనం కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. అంతకుముందు వారు గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజి పోషించిన పాత్ర చాలా అమూల్యమైనదని మరియు భారతీ యుల్లో స్ఫూర్తిని నింపినదని తెలుపుతూ వారు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను పాటించడంతో భారతదేశానికి స్వాతంత్ర్యం లభించినదని మరియు బ్రిటీష్ వారు మన దేశాన్ని విడిచి వెళ్లారని గుర్తు చేస్తు కేవలం అహింస అనే ఆయుధాన్ని నమ్ముకొని వివిధ సందర్భాలలో ఘనవిజయాలను సాధించమాని ముఖ్యంగా భారతదేశ అభివృద్ధికి ప్రధాన సూచికైన రాజ్యాంగాన్ని నిర్మిం చుకోగలగిమాని తెలిపారు. విదేశాల లో సైతం వారి ప్రభావం ఉన్నదని నేటికి వారు చేసిన కృషిని స్మరించు కుంటారని మరియు వారు తెలుపబడి నటువంటి సూత్రాల ను ఘనీయంగా పాటించి అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని కొనియాడుతూ కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా ముందుకు కొనసాగి వారి ప్రసంగాలు మరియు సందేశాల ద్వారా చాలా మందిని ఆకర్షించారని చెప్పారు. దురదృష్టవ శాత్తు వారు నాథూరాం గాడ్సే గారి చేతుల్లో హత్యకు గురైనారని విచారం వ్యక్తం చేశారు.గాంధీజి చూపెట్టిన అహింస మార్గాన్ని తప్పనిసరిగా పాటించి పలు సమస్యలకు పరిష్కారం చూపుత ందని చెప్పారు. నేడు భారతదేశం ప్రపంచానికే దిక్చుచిగా కొనసాగడా నికి గాంధీజి సూచనలే చాలా ఉపకరి స్తున్నాయని గుర్తుచేస్తు వారికి సంతాప సూచకంగా పాఠశాలలో విద్యార్థులచే రెండు నిమిషాల పాటు మౌనం పాటింపచేశారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓకే రోజు 7 కంటి శస్త్ర చికిత్సలు విజయవంతం



రాజన్న సిరిసిల్ల, జనవరి 30: (నేటినిజం ప్రతినిధి): కంటిపై పొరతో బాధపడుతూ చూపు మందగిస్తున్న నేపథ్యంలో ఆస్పత్రి వైద్య సేవ నిమిత్తం వచ్చిన వారికి వైద్యుల సూచన మేరకు శస్త్ర చికిత్సలు జరిపాము.

ఇందులో భాగంగా సిహెచ్ శ్రీదేవి మల్యాల గ్రామం చందుర్తి మండలం, డి సత్తమ్మ వేములవాడ, పి దేవయ్య, బి నర్సయ్య మామిడిపల్లి గ్రామం కొనరావుపేట్ మండల, ఎస్ రాములు మల్యాల గ్రామం చందుర్తి మండలం, జి లచ్చవ్వ జోగాపూర్ గ్రామం చందుర్తి మండలం, బి రామయ్య సిరికొండ మండలం నిజాంబాద్ జిల్లా చెందిన వీరికి పోరను తొలగించి లెన్స్ ను అమర్చిన శస్త్ర చికిత్సలు విజయవంతం చేశాం.

కంటి లో పొర పెరిగి చూపు మందగిస్తున్న వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలియజేస్తున్నాం. ఈ సేవలను ప్రజలు సద్విని చేసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రేగులపాటి మహేష్ రావు, డాక్టర్ వెంకట్, కంటి వైద్య చికిత్స నిపుణులు ఖాదర్, రత్నమాల, కంటి వైద్య సహాయకులు రాజేందర్, నర్సింగంలు ఉన్నారు

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.